★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 4-122, SUNDAR NAGAR, ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

Postal Regd. No. VSP-142/07-09
RNI APTEL /2006/17980

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం  సంపుటి : 3  సంచిక : 5  ఎడిటర్ : వై. కనకరాజు  2008 అక్టోబర్ 16-30  పేజీలు : 8  వెల : రూ. 5/-

**★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.**

**★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు.**

## లోకపాలకుడు 2



*(గత సంచిక తరువాయి...)*

నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించమన్న క్రీస్తును మనవే గౌరవించకపోతే క్రీస్తునెరుగని వారెట్లు గౌరవిస్తారు.

ప్రపంచంలో ఎవరు పుట్టినా, చనిపోయినా, ఏదైనా సాధించినా, మరేదైనా చేస్తామని ప్రకటించినా ఒక తేదీ వ్రాయాలి. ఏ రోజును గూర్చి ఐనా చెప్పాలంటే తేదీ చెప్పబడాలి సంవత్సరం వ్రాయాలి. దేశాల మధ్య ఒడంబడికలు జరుగుటకు తేదీ వాడాలి. ఏమి చేయాలన్నా 'క్రీస్తు శకం' పాటించాలి. లేకపోతే అంతా గలిబిలే. కాదనలేని నిజమిది. యేసుక్రీస్తు పుట్టకముందు (బి.సి) అని, అంతకుముందు సంవత్సరాలను లెక్కిస్తున్నాం. ఆయన పుట్టిన తరువాత (ఎ.డి) అని ఆయన తరువాత సంవత్సరాలను లెక్కిస్తున్నాం. ఆయన పుట్టి నేటికి 2008 సంవత్సరాలు అయినట్లు చరిత్ర సాక్ష్యం. మనం అనుదినం వ్రాస్తున్న క్రీ.శ. 2008 మన కళ్లెదుట సాక్ష్యం మిస్తుండగా క్రీస్తును ఎవరు కాదనగలరు. నాటి నుంచి నేటి వరకు ఆయన స్థాపించిన ప్రేమ సామ్రాజ్యం వర్ధిల్లుతూనే వుంది. కాదనలేని నిజమది.

దానికి అంతం లేదు. పెరిగేదే కాని తరిగేది కాదు ఆయన ప్రేమ సామ్రాజ్యం. ఆయన ప్రేమను లోకానికి వెల్లడి చేసారు. అదే ప్రేమను మనకును పంచారు. అనేకులకు ఆ ప్రేమనే పంచమన్న బాధ్యతను క్రైస్తవులమైన మనపై పెట్టారు. అది సక్రమంగా నిర్వర్తిస్తే మన బ్రతుకు కాలం ధన్యమైనట్లే. ప్రియులారా, ఆయన ఎల్లవేళలా మనకు తోడై మనలో వుండి నడిపిస్తారు. ఆయన ఈ లోకాన్ని ప్రత్యక్షంగా బైబిలు ద్వారా, పరోక్షంగా సంవత్సరాల లెక్కల ద్వారా ప్రేమతో శాసిస్తున్నారు, పాలిస్తున్నారు. ఆయన రాజ్యం ఈ లోకమా? ఈ లోకాన్ని ఆయన కోరుకున్నారా? లేదు ప్రియులారా ఆయన ఈ రాజ్యభోగాలను కోరలేదు. మానవుల పాప ప్రాయశ్చిత్తం తన రక్తం చిందించుటకు వచ్చిన దేవుని కుమారుడని బైబిలు చదివిన ప్రతి క్రైస్తవులు నమ్ముతారు. ఆయన రాజ్యాలు స్థాపించుటకు, యుద్ధాలు చేయుటకు, మత బేధాలు పుట్టించుటకు రాలేదు. మతాలు మార్చుటకు అసలే రాలేదు. ఆయన తమ ప్రేమతో మానవ మనస్సులను జయించారు. జయిస్తూనే వుంటారు. ఆయన బ్రతుకు కాలంలోనే మత మార్పిడులను వ్యతిరేకించారు. అటువంటి ఆయన మతాలు మార్చరు. ఆయనను ప్రకటించే శిష్యులు కూడా మతాలు మారమని చెప్పరు. మతాలను గూర్చి యేసుక్రీస్తు పలికిన మాటగా బైబిలు నందుగల వచనం చూద్దాం.

**★ *అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని సంచరింతురు. అతడు కలిసినప్పుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు***

ఇంత ఖండితంగా ఆయన ఆ రోజులలో బోధిస్తే ఆయన మతస్థాపకుడెట్లగును. ఆయనే కాదు ప్రపంచ ప్రసిద్ధి చెంది మానవులచే పూజింపబడుతున్న వారెవరూ మతాలు స్థాపించలేదు. స్థాపించుటకు వచ్చినట్లు వారని గూర్చి చెప్పినట్లున్న గ్రంథాలూ లేవు. యేసుక్రీస్తు రాజ్యం ఎక్కడిదో ఆయన మాటలలోనే చూద్దాం....

**★ *యేసు- నా రాజ్యం ఈ లోక సంబంధమైనది కాదు, నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను***

ఇంతగా క్రైస్తవులమైన మేము యేసుక్రీస్తును ప్రకటించుటకు కారణం ఆయన మానవులపై కనబరిచిన ప్రేమే. ప్రేమతో ప్రపంచాన్ని జయించవచ్చు అనేందుకు మనకు 'యేసుక్రీస్తు' ప్రత్యక్ష ఉదాహరణ. ఆయన ఎటువంటి యుద్ధం చేయలేదు. అలా యుద్ధాలు చేయకుండా ప్రపంచాధిక్యత అసాధ్యం అనుకునే వారుంటారని భవిష్యత్తు ఎరిగిన దేవుడు మన దేశానికి ఇచ్చిన మహత్తర బహుమానమే 'మహాత్మాగాంధీ' జీవితం. అటువంటి సందేహాన్ని వెలిబుచ్చే వారికి గాంధీ జీవితమే ఒక జవాబు. గాంధీజీ కూడా ఎటువంటి రక్తపాతాలు సృష్టించే యుద్ధాలు చేయకుండానే మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చినవారిలో ప్రథములయ్యారు. అందుకే ఆయనను మనదేశం 'జాతిపిత'గా గుర్తించి గౌరవిస్తుంది.

ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి మరెన్నో వివరణలు రాబోయే మీ అభిమాన 'క్రైస్తవనాడు' సంచికలలో రావాలని....

క్రైస్తవనాడు పేపరు కొరకు ప్రార్థించండి! సహకరించండి!!

**తండ్రియైన దేవునికి, ప్రభువైన యేసుక్రీస్తుకే మహిమ కలుగును గాక!**




*ప్రభువునందు ప్రియులకు!*

**క్రైస్తవ కుటుంబాల నుండి ఇంతకు ముందెన్నడూ రానటువంటి వినూత్న పోకడలతో తెలుగు వారందరి ముందుకు త్వరలో రాబోతుంది "ఆశీర్వాదం" మాస పత్రిక. చదివిన వారందరు ఇంకొ కరికి తెలిపే విధంగా "ఆశీర్వాదం" ఉండాలనే మా ఆశ. మీరంతా సహకరిస్తే అదేమంత పెద్ద విషయం కాదు. అందుకు మీ ప్రార్ధనా సహకారాలు ఎంతైనా అవుసరం. క్రైస్తవలోకం నుండి వస్తున్న అమూల్య మాస పత్రిక "ఆశీర్వాదం" అని మీరు చదివిన తర్వాత చెప్పక మానరు. ఇది నిజం. మా కొరకు ప్రార్థించండి.**

**దేవునికి స్తోత్రము**

**పుచ్చుకొనుట కంటే ఇచ్చుట ధన్యతన్న వాక్యాన్ని నెరవేరుస్తూ ప్రేమతో చందాలు పంపి క్రైస్తవనాడును బలపరుస్తున్న మీకు మా వందనములు**

# విజయవంతంగా చిరు "ప్రజా అంకితయాత్ర"

ప్రజారాజ్యం అధినేత చిరంజీవి ప్రజా అంకిత యాత్ర జిల్లాలో ఉత్సాహంగా ప్రారంభమయింది. ఆద్యంతం అభిమానులను, కార్యకర్తలకు హుషారెక్కిస్తూ నేతల్లో ఆశలు చిగురింపజేశారు. మంగళవారం ఉదయం తగరపువలసలో తన యాత్రను ప్రారంభించారు. సాయంత్రానికి ప్రజలు పోగయిన ప్రతి చోటా రెండు మూడు నిముషాలు మాట్లాడి వారి మనసులు గెలవడానికి ప్రయత్నించారు. మండుటెండలో సైతం ప్రజల హృదయానికి హత్తుకునే విధంగా ప్రసంగించి జేజేలందుకున్నారు. పీఆర్పీ తెల్లకాగితమని, ప్రజలు ఏం కోరితే అదే తమ ఎజెండా అని చెప్పారు. 'నా బలం బలంగం అంతా మీరే. డేరింగ్ అండ్ డైనమిక్ హీరోలు మీరే. ఈ రోజు నా యాత్రకు ఇంధనం కూడా మీ యువతే' అంటూ కళాశాల విద్యార్థులను, హాజరైన యువ జనాన్ని ఉద్దేశిస్తూ అవంతి కళాశాల ఆవరణలో కొద్దిసేపు ప్రసంగించారు. మీ తల్లి తండ్రులను చైతన్యపరచి వారిలో ప్రజారాజ్యం పార్టీ అవిర్భావ ఉద్దేశాన్ని పాదుకొల్పాండని సూచించారు. తగరపువలసలో సినిమా హీరొగా చూడటానికి వచ్చారా? అవినీతి రహిత సమ సమాజాభివృద్ధి సాధించగలననే నమ్మకంతో వచ్చారా? అంటూ ప్రశ్నించి సరికొత్త పాలన అందించేది చిరంజీవేననే సమాధాన్ని రాబట్టారు. సేవ చేయమని, సుపరిపాలన అందించమని మీరు కోరితేనే ప్రజారాజ్యం పార్టీ అవిర్భవించిందని చెప్పగానే జనాలు ఆనందతో కరతాళ ధ్వనులు చేశారు. మత్స్యకారుల్ని వృత్తులకు దూరం చేస్తున్నారని, అసంఘటిత రంగ కార్మికులకు ఆసరా లేకుండా చేస్తున్నారని ప్రభుత్వంపై



ధ్వజమెత్తారు. తగరపువలసలో ఏయే సామాజిక వర్గాలున్నాయో వారి సమస్యలపైనే ప్రధానంగా దృష్టి పెట్టారు. " సంక్షేమం నేతలకు- సంక్షోభం మనకా" అంటూ రాజకీయ అవినీతిని ఎత్తిపొడిచారు. తనకు స్ఫూర్తిగా నిలిచినది అంబేద్కరేనంటూ స్థానిక అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించారు. హైవే మీదుగా ఆనందపురం వస్తూ మధ్యలో ఓ మూగ పాపను తన వాహనంలోకి ఎక్కించుకుని పీఆర్పీ సేవాభావాన్ని తెలియజేశారు. గంర్రెడ్డి రమణ అనే వికలాంగుడు తన ట్రై సైకిల్ పాడయిపోయిందని చిరంజీవి వద్ద మొరపెట్టుకుంటే మరమ్మత్తులకు వెయ్యిరూపాయలు అందజేశారు.

**ఉప్పు సత్యాగ్రహాన్ని గుర్తుచేశారు**

పెందుర్తికి చేరిన చిరంజీవికి స్థానిక నేతల నుంచి మేళతాళాలతో *2 లో...*

## క్రైస్తవనాడు ఆహ్వానం

పాఠకులకు మరియు కాపర్లకు ఓ విన్నపం!
మీరు విశాఖ వారైనా, దూరప్రాంతాలవారైనా
మీకిదే మా ఆహ్వానం!!
మీ రాక, మీ ప్రార్థనలు మాకు ఆశీర్వాదం

ప్రతి నెల 20 తేదిన సా॥ కార్యాలయం వద్ద ప్రార్థన జరుగుతుంది. అవకాశం ఉన్నవారు పాల్గొనాలని తెలియజేస్తున్నాం

H.O. : D.No. 4 -122, SUNDAR NAGAR,
ADARSHNAGAR, VISAKHAPATNAM - 530 040
Cell : 9490266640, 9346960601, 9292006116,

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం**

*అనేక ప్రాంత క్రైస్తవుల అభిప్రాయం మేరకు బైబిలుపై క్రైస్తవ, క్రైస్తవేతరులకున్న సందేహాలు ప్రశ్నల రూపంలో ఇవ్వబడుతున్నాయి. జవాబు తెలిసిన వారు వివరంగా లేఖనాధారము చేసుకుంటూ వ్రాయండి. అవి రాబోవు సంచికల్లో ప్రచురిస్తాం. తద్వారా అనేకులకు జవాబులు తెలిసి సేవలో బలంగా వాడబడతారు. మేమిచ్చిన ప్రశ్నలే కాకుండా మీ మీ ప్రాంతాల్లో మీకు వినికిడిలో కొచ్చిన ప్రశ్నలు మరియు తెలిస్తే వాటికి జవాబులు మాకు వ్రాయండి. సంతకం చేసిన మీ ఫోటో, అడ్రసు, ఉంటే ఫోన్ నెంబరు తప్పని సరిగా పంపండి. వాటిని కూడా మీ జవాబుతో లేక ప్రశ్నలతో పాటు వీలైతే ప్రచురిస్తాం.*




## ఇప్పటి వరకు మా వినికిడిలో కొచ్చిన ప్రశ్నల్లోకొన్నిటిని ఇక్కడిస్తున్నాం

- ఏడేండ్లశ్రమలని తరచుగా వింటుంటాం. దీనిపై బైబిలు వివరణేంటి? సాక్ష్యమంటే ఏంటి? సాక్ష్యం ఎవరికోసం ఎవరివ్వాలి?
- హేరోదు రెండు సంవత్సరాల్లోపు పిల్లల్ని ఏ కారణంచేత చంపాడు?
- దేవుడు కనబడ్డాడని, మాట్లాడారని అనేకులు చెప్తుంటారు? ఆ మాటల్ని ఎంతవరకు నమ్మొచ్చు? ఈ విషయంపై బైబిలేమంటోంది? సువార్త కున్న ఆధిక్యతేంటి? ప్రార్థనకున్న ప్రాముఖ్యతేంటి?
- యేసు మత్తయిసువార్త 10వ, అధ్యాయం 6వ, వచనంలో తన శిష్యుల్ని అన్యజనుల దారిలోకి వెళ్ళొద్దన్నారు. ఆయనే మరలా సర్వలోకానికి వెళ్ళి సువార్త ప్రకటించమని తన శిష్యులకు చెప్పినట్లు మార్కు సువార్త 16వ, అధ్యాయం 15వ, వచనంలో ఉంది. యేసు తన మాటను తానే మార్చారు
- ఎందుకు? ప్రకటన గ్రంధాన్ని గూర్చి చెప్తూ భవిష్యత్తుని తెలిపే గ్రంధమనే అనేకమంది క్రైస్తవులంటుంటారు! నిజమేనా?
- సాతాను నుండి విడిపించుటకు యేసుబలి అయ్యారని చెప్తుంటారు. యేసుబలి సాతానుకు అర్పించబడిందా? లేక దేవునికా? మానవులకు మరణాంతరం రక్షనుంటుందని అంటుంటారు, నిజమేనా? ఈ విషయంలోనే మరి కొందరు మరణించిన వారికి బదులు భూమిపై
- వేరొకవ్యక్తిని ఎన్నుకొని రక్షిస్తారట! అందువల్ల మరణించిన వ్యక్తికి రక్షణ వస్తుందని చెప్తుంటారు? సంపూర్ణవివరణ ఇవ్వగలరు. తండ్రియైన దేవుడు, పరిశుద్ధాత్మ లేరని యేసు ఒక్కరే కలరని కొంతమంది బోధ. బైబిలు ఈ విషయమై ఏమంటుంది?
- యేసుక్రీస్తు చిత్రపటాల్ని ఆరాధించవచ్చా? అసలు మనిండ్లలో వాటిని పెట్టుకోవచ్చా?
- ఇతర దేవతల్ని అరాధించిన వారిని బైబిల్లో చంపమన్నట్లుందా? అందును బట్టియే పౌలు యేసుని ఆరాధించిన వాళ్ళని చంపాడా?

మీరు ప్రశ్నాజవాబులు పంపాల్సిన చిరునామా : **Y.KANAKA RAJU,** POST BOX - **1635,** AKKAYYAPALEM, VISAKHA-530 016

## THINGS GOD HATES/ Proverbs 6:16-19

The book of Proverbs notes 14 types of people and actions that God hate. Let these be guidelines of what we are not to be and do!



బ్రదర్ షాలేమ్ ఇశ్రాయేలు

| | |
|---|---|
| Violent people | Proverbs 3:31 |
| Haughtinessm, lying, mujrdering, scheming,eageerness to do wrong, a false witness, stirring up discord | Proverbs6:16-19 |
| Those who are untruthful | Proverbs 12:22 |
| The sacrifice of the wicked | Proverbs 15:8 |
| The way of the wicked | Proverbs15:9 |
| The thoughts of the wicked | Proverbs15:26 |
| Those who are proud | Proverbs16:5 |
| Those who judge unjustly | Proverbs 17:15 |

★ ఇట్టి తెలివి నాకు మించినది అది అగోచరము అది నాకందదు.

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు చందాలు పంపి పొందొచ్చు**

## విజయవంతంగా చిరు "ప్రజా అంకితయాత్ర"



**మొదటిపేజీ తరువాయి.....** ఘనస్వాగతం లభించింది. యాత్రలో పాల్గొన్న జనాన్ని గాంధీజీ ఉప్పు సత్యాగ్రహానికి భారీగా జనం తరలారని విన్నాను. ఇపుడు కళ్లారా చూస్తున్నానంటూ తన ఆనందాన్ని ప్రకటించారు. పుస్తకాలు చదవడం ద్వారా తాను ఎలా ప్రభావితమయిందీ వివరించారు. 'ది సీక్రెట్' అనే పుస్తకంలో ఎవరైనా బలంగా ఒకదాన్ని నమ్మితే అది జరిగి తీరుతుందని రచయిత పేరొన్నారన్నారు. 'రాజరీయాల్లోకి రాకూడదని బలంగా కోరుకున్నప్పటికీ ఈ రంగంలోకి అడుగుపెట్టడంతో రచయిత నిర్ణయం తప్పిందనుకున్నాను. ఈరోజు మిమ్మల్ని చూస్తే మీరెంతగా నేను రాజకీయాల్లోకి రావాలని కోరుకున్నారో తెలిసింది. నాకంటే ఎక్కువ నమ్మకం పెంచుకున్న మీ వైపే విధి మొగ్గిందం'టూ జనాలు జేజేలందుకున్నారు.

**స్వార్థం లేదు... సారధి నేనవుతా.....**

ప్రజారాజ్యం పార్టీ రథంలో ప్రజలే కూర్చుంటారు, సారధిని నేనవుతా అంటూ ప్రజాస్వామ్య పరిరక్షణే పీఆర్పీ ధ్యేయమని చిరంజీవి తెలిపారు. రాజకీయం డబ్బు సంపాదించడానికి లైసెన్సుగా మారిపోయిందని, రాజకీయ అవినీతి కుళ్లు కడగాలనే ఇందులో ప్రవేశించానని తన దృక్పధాన్ని వెల్లడించారు. బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు దామాషా పద్దతిలో తమ పార్టీ ప్రాతినిధ్యమిస్తుందన్నారు. తనకు స్వార్ధంలేదని తనకు ఉన్నది చాలంటూ ప్రజాపక్షమే పీఆర్పీ ధ్యేయమన్నారు. చిరు ప్రభంజనంలో యువత ప్రాతినిధ్యాన్ని చూసి భయపడుతున్న నేతలు ఓటర్ల జాబితాలో యువత పేర్లను గల్లంతు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే ఓటర్ల నమోదు కార్యక్రమంలో యువతే తమ ఓట్లను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

**ఉత్త ఆంధ్ర కాదు... ఉత్తమాంధ్ర**

ప్రస్తుత నేతలు తరిగిపోని సహజ వనరులున్న ఉత్తరాంధ్రను ఉత్త ఆంధ్రగా మార్చారని, దాన్ని ఉత్తమాంధ్రగా మార్చడమే పీఆర్పీ ధ్యేయమని సబ్బవరంలో చిరంజీవి పేర్కొనడంతో ప్రజలు పెద్ద ఎత్తున హర్షధ్వానాలు చేశారు.

అనంతరం చోడవరంలో గోవాడ చక్కెర కర్మాగార కార్మికుల కష్టాలు, రైతు సంక్షోభంపై ప్రసంగిస్తూ వచ్చేవన్నీ మంచిరోజులేనని అభయమిచ్చారు. అనారోగ్యంతో ఆసుపత్రికి వెళితే వేల రూపాయలు దోచేస్తున్నారని చిరంజీవి చెబుతున్నపుడు అభిమానులు 'మీ ఆరోగ్యం జాగ్రత్త'ంటూ గోల చేశారు. తన ఆరోగ్యాన్ని చూసుకోవడానికి మీరంతా ఉన్నారనే ధీమాతోనే మండుటెండను సైతం లెక్కచేయకుండా పర్యటిస్తున్నాని చిరంజీవి బదులుచ్చారు.

**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

ప్రకటనదారులకు మరియు చందాదారులకు

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,500/- |
| CENTRE PAGES | 5,000/- | 2,800/- | 1600/- |
| REAR PAGE | 8,000/- | 3,500/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 5,000/- |
| CENTRE PAGES | 8,000/- | 4,500/- | 2,500/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,500/- |

ఫోన్స్: 9346960601, 9490266640, 9292006116

మీ మీ ప్రాంతాలకు వచ్చి సంవత్సర, అర్థసంవత్సర చందాలు మరియు వ్యాపార ప్రకటనలు తీసుకోవాలనే మాకుంటుంది. కాని ఒక్కోసారి వీలుపడట్లేదు. కాబట్టి మీ ప్రకటనల వివరాలు మాకు ఈమెయిల్ లో పంపితే ప్రచురించగలం.ప్రకటించబడిన రేటు క్రింది ఇవ్వబడిన బ్యాంక్ అకౌంట్లో జమచేసి ఫోన్ చేయగలరు. చందాదారులు చందాలను అలాగే జమచేయవచ్చు. లేదా మీ సొమ్మును ఎం.ఓ./ డి.డి./ చెక్/ రూపాన మాకు పంపి సహకరించాలని మనవి. ICICI BANK, CURRENT ACCOUNT NO.: 631605 008664. మీ డబ్బుకు తగు రశీదు తప్పక పొందండి. వెంటనే క్రింద ఇవ్వబడిన నెంబర్లలో ఏదైనా ఒకదానికి ఫోన్‌చేసి నిర్ధారించుకోండి. ఫోన్ చేయుటవల్ల మన సంతోషం పరిపూర్ణమవుతుందని గుర్తెరగండి! చందాదారులు ఏ కారణం వల్లనైనా పేపరు అందకపోయినా లేక అడ్రసు మారినా మాకు తెలియజేయండి. వెంటనే పంపుతాం.

మీ పెళ్లి/ పుట్టినరోజు వివరాలు మాకు తెలియజేయండి.

మీ ఫోటోలతో సహా వివరాల్ని శుభాకాంక్షలతో **ఉచితంగా** ప్రచురిస్తాం. వివరాలతో పాటు మీ చందా/ప్రకటన రశీదు జెరాక్సు కాపీ జతచేయడం తప్పనిసరి. రశీదు యొక్క జెరాక్సు కాపీ లేకుండా వచ్చినవి పరిగణింపబడవు. మీ ప్రకటనలు ఆంధ్రా అంతటా అనేక ప్రాంతాల్లో తెలుస్తాయని గమనించండి.

సంవత్సర చందా: రూ. 200/-* అర్థసంవత్సర చందా: రూ. 100/-*

Address : Editor, **CHRISTAVANAADU,** 4-122, Sundar Nagar, Adarshnagar, Visakhapatnam-530 040.
Cell : 9346960601, 9849134647, 9393121588, 9866113513

*ఉచితంగా శుభాకాంక్షలు ప్రకటించుకునేవారికి పై రేట్లు వర్తిస్తాయి.

క్రైస్తవనాడు ఏజెంట్‌నని ఎవరైనా వస్తే పైన ఇవ్వబడిన నెంబర్లకు సంప్రదించాలని మనవి.

గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి,భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు
★ గుర్తున్న వచనాలు పరిశుద్ధ గ్రంధమైన బైబిల్లోవి

దేవుడు ఒక్కడే! బైబిల్ ఒక్కటే!! సంఘము ఒక్కటే!!! అదే...

క్రీస్తు సంఘము

- ★ బైబిల్ నందున్న ఒకే ఒక్క సంఘం (ఎఫెసీ 4:4-6, రోమా 16:16, 1కొరింథి 12:12)
- ★ ప్రవక్తలు ప్రవచించిన సంఘం (యెషయా 2:2-4, మీకా 4:1-2, రోమా 1:16)
- ★ పరలోకమందు వ్రాయబడిన సంఘం (హెబ్రీ 12:23)
- ★ యేసు కట్టుదునని చెప్పిన సంఘం (మత్తయి 16:18)
- ★ యేసు తన రక్తమిచ్చి కొన్న సంఘం (అపొ. కా.20:28, ప్రకటన 5:9-10)
- ★ యేసు ఉండే సంఘం (మత్తయి 18:20)
- ★ రక్షణ పొందినవారు ఉండే సంఘం (అపొ.కా. 2:47, ఎఫెసీ 5:23-30, 2 తిమోతి 1:10)

రోమా16:16

[illegible] D.Th. [illegible]
[illegible] గుంటూరు -522 007. సెల్: 944 1045 118

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 3 సంచిక : 5 1-15 అక్టోబర్, 2008

★ ★ ★

# సిరిమంతులు

ధనం! ధనం!! ధనం!!! బైబిల్ చేతపట్టుకుంటే చాలు, అత్యధికుల ఆలోచనలివే. వీరిలో పెద్దా, చిన్నా అన్న తేడాలేదు. అందరిదీ ఒకటే రూటు. ఆరూటువైపు ఒకటే పరుగు. లోకంలో క్రీస్తుకొరకు పనికిమాలిన సేవకులు అనేకుల ఇండ్లల్లో కంప్యూటర్‌లు, వాటికి ఇంటర్‌నెట్‌ల కలెక్షన్లు ఎందుకు? అని ఆరాతీస్తే విదేశాలకు నిరంతరం ఈమెయిల్ ఇచ్చుటకట! తద్వారా విదేశీయుల ఔదార్యాన్ని వీరి ఆస్తులుగా మార్చేందుకని సేవాభారం కలిగిన వారు బహిరంగంగానే చర్చించుకొంటున్నారు. విదేశీ 'దానం' వచ్చుట మొదలైందా! వీర్నిక పట్టలేం! వీరి విలాసాలకు అంతే ఉండదు. సేవలో తిరగాలి కదా బ్రదర్ అని రకరకాల వాహనాలు కూర్చుకుంటారు. గృహోపకరణాలకైతే లెక్కేలేదు. కోటీశ్వరులైన వ్యాపారవేత్తలు, పెద్ద పెద్ద జమీందారులు, ఆఫీసర్ల ఇండ్లల్లో కూడా వీరింట్లో ఉన్నంత హంగామా ఉండదు. వీరిని ఎవరైనా పలకరిస్తే ఇదంతా దేవుని కృప బ్రదర్ మా ప్రార్థన దేవుడు విన్నాడు బ్రదర్ అంటారు. దానికి సంబంధించిన రిఫరెన్సులు బైబిల్లోవి చూపి లేఖనాల్లో సరిగా అవగాహన క్రైస్తవుల్ని బోల్తా కొట్టిస్తూంటారు. వారు కూడా అది నిజమే గాబోలు అనుకొనుట అక్కడక్కడ మనం వింటుంటాము. విదేశీయుల "దానాన్ని" పొందుట తప్పని నా అభిప్రాయంగాదు. కానీ దాన్ని వారు క్రీస్తు సేవపై ఉన్న మక్కువతో ఇస్తుంటారన్నది జగమెరిగిన సత్యం. వారి దానం ఇక్కడ సేవకుల విలాసాలుగా మారుట హేయం. దైవలేఖన వ్యతిరేకం. కాబట్టే నేడు ఆయా దేశాల పరిస్థితి దిగజారుతోంది. ఇప్పటికైనా విదేశీయులు మేల్కొనాలి. ఇక్కడి వారు కూడా పరిస్థితుల్ని అంచనా వేసి దేవోగ్రత నుండి తప్పించుకోవాల్సిన అవుసరత ఎంతైనా ఉందని అంటున్నారు బైబిలు పండితులు. దైవోగ్రత రాకుండుటకై తమ తమ తప్పుల్ని సరిచేసుకోవాలంటున్నారు. ఒక వేళ వారికది తప్పనిపించక పోతే.... వారి మనస్సాక్షే వారి మీద నేరం మోపక మానదంటున్నారు. అయినాసరే పర్వాలేదు అనుకుంటారా అది వారి ఇష్టం అంటున్నారు లేఖనాల్లో అవగాహన గలవారు. యేసుక్రీస్తు రాళ్ళతో కొట్టమంటే వ్యభిచారిణి రాళ్లతో కొట్టకుండా మనస్సాక్షిచేత గద్దించబడిన వారికంటే... క్రీస్తు సేవాముసుగులో ఆస్తులు కూర్చుకుంటున్న వారు దేవుని దృష్టిలో భ్రష్టులేనని బహిరంగంగానే చర్చలు జరుగుతున్నాయి. క్రీస్తును విమర్శించే వారికంటే క్రీస్తునే బోధిస్తున్నామను కొంటున్న వీరే సేవకు ఆటంకులట! అట్టివారిని సద్విమర్శతో సరిచేయువారెందర్నో నేడు దేవుడు లేపారు. సద్విమర్శల వల్లనైనా అట్టివారిలో మార్పు వచ్చి దేవుని సేవ ఘనంగా జరగాలన్నదే అందరికోరిక.

ఎవరూ దేవునికిని సిరికిని దాసులైయుండనేరరు జాగ్రత్తసుమా!

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును.........మా కొరకు ప్రార్థించుడి" (2 థెస్స 3:1)

ఎడిటర్‌కు వ్రాయాలంటే :
Y.KANAKA RAJU
POST BOX - 1635,
AKKAYYAPALEM
VISAKHAPATNAM-530 016

కార్యాలయానికి వ్రాయాలంటే:
CHRISTAVANAADU
POST BOX - 405,
WALTAIR R.S.
VISAKHAPATNAM - 530 004

ప్రార్ధనలతో, చందాలతో
క్రైస్తవనాడును బలపర్చండి

క్రైస్తవనాడు విస్తరించేందుకు
చందాను కట్టి సహకరించండి

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

## భూమిని గూర్చి

దేవుని మాట... శాస్త్రజ్ఞుల మాట...

బైబిల్ × సైన్స్ 36

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్సు సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజెప్పటకు చేయు ప్రయత్నమే ఈ "దేవునిజ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.

సేకరణ, వివరణ : వై.ఎల్.రవిరాజు

★ వర్షమునకు తండ్రియున్నాడా? మంచుబిందువులను పుట్టించువాడెవడు? మంచుగడ్డ యొవని గర్భములోనుండి వచ్చును? ఆకాశమునుండి దిగు మంచును ఎవడు పుట్టించును? జలములు రాతివలె గడ్డకట్టును; అగాధజలముల ముఖము గట్టిపరచబడును.

*(గతసంచిక తరువాయి....)*

❑ అంటార్కిటికా వైశాల్యం దాదాపు కోటిన్నర చదరపు కిలోమీటర్లు. శీతకాలంలో దాని చుట్టూ ఉండే సముద్రజలాలు లక్ష చదరపు కిలోమీటర్ల మేరకు గడ్డకట్టిపోతాయి!

❑ అంటార్కిటికాలో ఉండే మంచు నంతా ఒక గదిలో పెట్టాలనుకుంటే ఆ గది పొడవు, వెడల్పు, ఎత్తులు సుమారు 3కోట్ల కిలోమీటర్లు ఉండాలి!

❑ తొలిసారిగా 1820లో కనుగొన్న ఈ మంచుఖండంలో శాశ్వతంగా నివసించే వారెవరూ లేరు. అనేక దేశాలకు చెందిన సుమారు 4000 మంచి శాస్త్రవేత్తలు వస్తూ, పోతూ పరిశోధనలు చేస్తుంటారు.

❑ ఈ దక్షిణ ధ్రువం నేల మీద నివసించే జంతువుల్లో అతి పెద్దది ఏంటో తెలుసా? 12 మిల్లీ మీటర్లుండే బుల్లి కీటకం! సముద్ర జంతువులు మాత్రం పెంగ్విన్లు, తిమింగలాలు, సీళ్ళులాంటివి కనిపిస్తాయి.

❑ సుమారు 20 లక్షల సంవత్సరాలుగా వర్షం కురియని ప్రాంతాలు కూడా ఇక్కడ ఉన్నాయి!




❑ ఇక్కడి సముద్ర జలాల్లో దొరికే క్రిల్స్ అనే జలచరాలను రోజుకు 4 టన్నుల వంతున తింటూ తిమింగలాలు సమారు ఆరు నెలల పాటు కాలక్షేపం చేస్తారు. ఒక తిమింగలం ఒక్క రోజులో తినే ఆహారం ఒక మనిషికి నాలుగేళ్ళు సరిపోతుంది!

***అంతా వ్యతిరేకం!***

అంటార్కిటికా అంటే గ్రీకు భాషలో ఆర్కిటికాకు వ్యతిరేకమని అర్థం. పరిస్థితులన్నీ అలాగే ఉంటాయి. ఆర్కిటికా (ఉత్తర ధ్రువం) భూభాగాల మధ్య ఉండే సముద్రమైతే, అంటార్కిటికా (దక్షిణ ధ్రువం) సముద్రా జలాల మధ్య ఉండే భూభాగం. భూమి స్యూర్యుడి కేసి కాస్త ఒరిగి ఉన్నందున ధ్రువాల్లో వేసవి, శీతాకాలాలే ఉంటాయి. వేసవిలో సూర్యుడసలు అస్తమించడు. శీతకాలంలో సూర్యుడసలు ఉదయించడు. ఆర్కిటికాలో ఆరు నెలలు సూర్యుడు కనిపిస్తూనే ఉండే వేసవి సమయంలో, అంటార్కిటికాలో ఆరు నెలల పాటు సూర్యుడు కనిపించని చీకటి శీతకాలం ఉంటుంది.

క్రైస్తవనాడు యాజమాన్యం నుండి మరో అక్షర దైవోపదేశ, సమసమాజ వార్తా మణిహారం.
తెలుగువారి హృదయాలలో చిరస్థాయిగా నిలిచే రూపకల్పనతో రాబోతున్న అమూల్య మాసపత్రిక




ప్రార్థించండి ! ప్రోత్సహించండి !! దైవ 'ఆశీర్వాదం' పొందండి !!!

మీ ప్రకటనలు క్రైస్తవనాడు ద్వారా అనేక జిల్లాల్లో ప్రకటించబడుతున్నాయి! గమనించండి.

మీ సంఘాలలో చేయు సువార్త, సేవాకార్యక్రమాల వివరాలు మాకు పంపి, 'క్రైస్తవనాడు'ద్వారా అందరికీ తెలియునట్లు ప్రకటించండి. మరనేకులు అలా చేయుటకు పురిగొల్పువారిలో మీరు పాలివారవండి.

ఫోన్ : 9346960601, 9490266640, 9292006116

బ్రదర్ **ఎం.ఎ.పాల్** పాస్టర్ ఆధ్వర్యంలో సిస్టర్ మేరీ మార్గరెట్ తెలుగులో
అనువదించిన జెకర్యాన్ టానీ ఫోమమ్ అనుభవంలో జనించిన రచన

క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేకం

# విజయవంతమైన ప్రార్థనకు మార్గము

(గత సంచిక తరువాయి....)

## ప్రార్థనలో కనిపెట్టి యుండుట

ప్రార్థనలో కనిపెట్టి యుండుట విజయవంతమైన ప్రార్థనకు మూలధారము. ప్రభువైన యేసు భూమి మీద తన పరిచర్య ప్రారంభించక ముందు 40 దినములు ఉపవాసముండి దేవుని సన్నిధిలో కనిపెట్టి ప్రార్థించెను. ఇదే పరిచర్యను మనం కొనసాగించాలని (కనిపెట్టుమని) వివరముగా తెలియజెప్పి యున్నాడు. - "కావున ఏ దినమున మీ ప్రభువు వచ్చునో మీకు తెలియదు గనుక 'మెలకువగా' ఉండుడి. ఏ జామున దొంగ వచ్చునో ఇంటి యజమానునికి తెలిసి యుండిన యెడల అతడు 'మెలకువగా' ఉండి తన ఇంటికి కన్నము వెయ్యనియ్యడని మీరెరుగుదురు''. - (మత్తయి 24:42,43). ఎందుకనగా సైతానే మనలను నావనం చేయుటకు, దొంగిలించుటకు, చంపుటకు వచ్చిన దొంగ - "ఆ దినమైనను గడియైనను మీకు తెలియదు కనుక మెలకువగా ఉండుడి" - (మత్తయి 25:13). - "మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు 'మెలకువగా'' ఉండి ప్రార్థన చేయండి.'' - (మత్తయి 26:41). - "కాబట్టి మీరు జరుగబోవు వీటి నెల్లను తప్పించుకొని మనుష్యకుమారుని ఎదుట నిలువ బడుటకు శక్తి గలవారగునట్లు ఎల్లప్పుడును ప్రార్థన చేయుచు "మెలకువగా'' ఉండుడని చెప్పెను'' - (లూకా 21:36). - "జాగ్రత్తపడుడి, "మెలకువగా'' ఉండుడి, ప్రార్థన చేయుడి, ఆ కాలమెప్పుడు వచ్చునో మీకు తెలియదు. ఒక మనుష్యుడు తన దాసులకు అధికారమిచ్చి ప్రతివానికి పనిని నియమించి 'మెలకువగా' ఉండుమని ద్వారా పాలకునికి ఆజ్ఞాపించి దేశాంతరము పోయినట్టే (ఆకాలము ఉండును) ఇంటి యజమానుడు ప్రొద్దు గుంకి వచ్చునో, కోడి కూయునప్పుడు వచ్చునో, తెల్లవారునప్పుడు వచ్చునో ఎప్పుడు వచ్చునో మీకు తెలియదు. ఆయన అకస్మాత్తుగా వచ్చి మీరు నిద్ర పోవుచుండుట చూచునేమో గనుక మీరు మెలకువగా ఉండుడి. నేను మీతో చెప్పుచున్నది అందరితోను చెప్పుచున్నాను'' - (మార్కు 13:33-37). అయితే ఈ వాక్యములు మన పరిశుద్ధ ప్రభువు ఆగమనము గురించి వర్తాస్తాయి. ఎందుకంటే ఈ సందర్భములో ఇంకొక యజమానుడు కూడ ఉన్నాడు. అతడు మన యజమాని కాడుగాని మనకు కీడు చేయుటకు వచ్చిన సైతాను. అందుకే అపొ. పౌలు (కొలస్సీ 4:2) లో ఈలాగు హెచ్చరించుచున్నాడు. - "ప్రార్థన యందు నిలకడగా ఉండి కృతజ్ఞత గలవారై దాని యందు మెలకువగా ఉండుడి''. - పౌలు దూర ప్రాంతాలలో చేసిన పరిచర్య ఎలా సాదించాడో, ప్రార్థనలో కనిపెట్టుట గురించి చెప్పియున్నాడు (11 కొరింధీ 6:5) - "దెబ్బల యందును, చెఅసాలలోను, అల్లరులలో, ప్రయాసములలోను, జాగరములలోను, ఉపవాసములలోను మిగుల ఓర్పు గలవారమై...''.

ప్రభువైన యేసు మనలను 'కనిపెట్టి' ప్రార్థించుమని చెప్పినాడు. పౌలు కూడ అదే పని చేసినాడు. మనము విజయవంతంగా ఉండటానికి ఇది తప్ప వేరే మార్గము లేదు. ఈ విషయములో పేతురు యొక్క ఉదాహరణ మనకు ఒక హెచ్చరికగా ఉండాలి. గెత్సెమనె తోటలో ప్రభువు, వారిని శోధనలో పడకుండునట్లు మెలకువకలిగి ప్రార్థించుమని చెప్పినాడు. కాని వారు అవిధేయులై నిద్రపోయారు. అయితే ప్రార్థించక నిద్రపోయిన వారిలో ఒకడు వెంటనే శోధనకు గురై ప్రభువును తృణీకరించెను. (ఇస్కరియోతుయూదా) అతడు దేవుని ఆదేశం గైకొని కనిపెట్టి ప్రార్థించి ఉండి ఉంటే కథ వేరే మలుపు తిరిగి ఉండేది.

యుగ సమాప్తికి దేవుని సమయం దగ్గర పడుతుండగా సైతాను తన బలమైన ఆయుధాలతో సంఘమును, మరి ముఖ్యంగా కట్టిపెట్టి ప్రార్థించేవారి మీద, దాడికి పొంచియున్నాడు.

### ప్రార్థనలో కనిపెట్టుట అనగానేమి?

కనిపెట్టుట అనగా బౌతికంగా, ఆత్మీయంగా దేవుని సన్నిధిలో 'చురుకైన' 'నిరీక్షణ' కలిగి యుండుట అప్పుడాయన నీ మనస్సును నీ హృదయాన్ని విప్పి నీకగోచరమైన విషయాలను ప్రత్యక్షపర్చును.

కనిపెట్టునప్పుడు ప్రభువు మన మనోనేత్రములను తెరిచి సైతాను దేవుని చిత్తం పై ఎలా దాడి చేస్తాడో మనకు చూపిస్తాడు. సైతాను దాడిలో, సంఘ పరిచర్య, మన శరీరాలు ఏవైనా గురికావచ్చు. నేను ప్రార్దనలో కనిపెట్టునప్పుడు ఒక కాగితం పెన్ను దగ్గర పెట్టుకొని దేవుడు నాకు సాతానుడు యొక్క పధకాల గురించి బయల్పర్చే విషయాలను, ఆ తరువాత వాడిదాడుల్ని ఎలా తిప్పికొట్టాలో నాకు తెలియడానికి రాసుకుంటాను.

కనిపెట్టడం అయిన తరువాత నేను ప్రభువుతో సంభాషించేదేమిటంటే, సైతానుపై నేను ఎదురు దాడి చెయ్యాలా? లేక నన్ను నేను కాపాడు కొనే ప్రయత్నం చెయ్యాలా? అని అడుగుతాను. వాడు దాడిచేసినప్పుడు వాడిని చితక కొట్టమని ప్రభువు చెపితే అలా చేస్తాను లేకపోతే వాడు ఎవరినైన సరే నాశనం చెయ్యడానికి ప్రయత్నం చేసినట్లయితే వారి ఆత్మ రక్షణను గూర్చి వారిని హెచ్చరిస్తాను. దేవుడు ఆ హెచ్చరిక నిచ్చే మనుషులకు ఎలాంటి సిద్ధపాటు ఉండాలని చెబితే అలాంటి సిద్దపాటుకు వారిని తయారు చేస్తాను. సైతాను యొక్క దాడి గురించి నేను 'కనిపెట్టడం' అనేది ఈ విధంగా పూర్తయి నాకు ప్రార్థనకు సమయం దొరకుతుంది.

ప్రార్దనలో సైతాను దాడి

సాధారణంగా విశ్వాసి అందరితో శాంతియుతంగా ఉండాలని కృషిచేస్తాడు. కాని మనం సైతానుతో ఎప్పుడు శాంతియుతంగా ఉండకూడదు. ప్రభువైన యేసు సిలువపై గెలిచిన సామ్రాజ్యమును అతడు



బ్రదర్ **ఎం.ఎ.పాల్** పాస్టర్

స్వాధీన పర్చుకున్నంత కాలం మనం వాడిని ఎదుర్కొనాలి. వాడిని నష్టపరచాలి, గాయ పర్చాలి. సైతానుకు మనం అనేక గాయాలు చెయ్యాలి. అలా చేసేంతవరకు విశ్వాసి విశ్రమించకూడదు. మిమ్ముల్ని కొన్ని ప్రశ్నలడగనివ్వండి. మీవలన సైతాను పొందిన గాయాలు ఒంటిపై మచ్చల్లా వాడియున్నాయా? ఈ ప్రాంతాల్లో సైతాన్ని దెబ్బ తీసాననే సంకేతాలు నీకున్నాయా? విషాధమైన నిట్టూర్పులతో - "పలానా పలానా వ్యక్తి లేకపోతే నఆలి సామ్రాజ్యము ఇంకా బలంగా ఉండేది'' - అనివాడు చెప్ప గలడా? యేసుక్రీస్తు అను జయశాలియైన మన సైన్యాధిపతి యొక్క కలువరి శిలువ ద్వారా సైతాను పునాదులు పగల గొట్ట బడినది నిజమే. ఆ పని మళ్లీ తిరిగి ఎవరు చేయనక్కరలేదు. కాని పగిలిపోయిన పునాదుల్ని తొలగించ వలసిన బాధ్యత మనదే. అవి ఎందుకు తొలగించాలి అంటే ఇంతకు ముందే పగలగొట్ట బడ్డాయి కనుక.

సైతాను మీద మనం ప్రయోగించ వలసిన ముఖ్య ఆయుదం 'ప్రార్దన'. సైతాన్ని ఎదుర్కోవలసిన సర్వాంగ కవచమును గూర్చి పౌలు భక్తుడు వ్రాస్తూ ముఖ్యమైన దాన్ని చిట్టచివర చెప్పాడు - ఆత్మ వలన ప్రతి సమయమందును ప్రతి విధమైన ప్రార్ధనను, విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి'' - (ఎఫెసీ 6:18:19). ఇలాంటి ప్రార్దనా ఆయుధాన్ని నీవు ఎలా వాడుతున్నావు. **(ఇంకావుంది)**

# స్తుతి యాగము కీర్తన 50:23

ప్రభువు నందు ప్రియులైన దేవుని సేవకులకు మరియు ఆయన రక్తములో పాలుపంచుకున్న క్రైస్తవ సహోదరి సహోదరులకు శుభమని చెప్పి వ్రాయునది.... స్తుతి అనేది ప్రాముఖ్యమైనది. ఎందుకనగా బైబిల్ గ్రంధములో ప్రార్ధన కంటే స్తుతికి చాలా ప్రాధాన్యత ఉన్నది. అలా అని ప్రార్ధనకు ప్రాధాన్యత లేదు అని నేను వ్రాయుట లేదు. దేవుడు ఇశ్రాయేలియులు చేయు స్తోత్రముల మీదా ఆశీనుడుగా ఉంటానన్నాడే గాని వారు చేయు ప్రార్ధన మీదా ఆశీనుడుగా ఉంటానని ఆయన చెప్పలేదు. ప్రార్ధన మన అవసరాలను తీర్చేది. కాని స్తుతి ఆయనను మహిమ పరచేది.

1 కొరింది పత్రిక 7:32లో పెండ్లి కానివాడు ప్రభువును ఏలాగు సంతోష పెట్టగలనని ప్రభువు విషయమైన కార్యములను గూర్చి చింతించుచున్నాడు.

ప్రియులారా ఈ లోకంలో జీవిస్తున్న మనము పది మంది కన్యకలను పోలియున్నాము. ఆయన పెండ్లికుమారునిగా రానై యున్నాడు. మనము వధువుగా ఆయనను ఎదుర్కొనవలసినవారమై యున్నాము. తగిన కాలము వచ్చును. అప్పుడు ఆయనకు మనకును వివాహము జరుగును. అయితే అంతవరకు మనము ప్రభువును సంతోషెట్టవలసిన వారమైయున్నాము. అసలు మనము దేవున్ని సంతోషపెట్టగలమా? ఒక మానవుడు దేవున్ని సంతోషపెట్టడమా ఇది ఆశ్చర్యం కదా...! కాని సత్యం. అయితే బైబిల్ గ్రంధములో దేవున్ని సంతోషపెట్టే అంశాలు రెండు కలవు.

1) మానవుడు మారుమనస్సు పొందినప్పుడు - లూకా 15:17.

2) స్తుతియాగము అర్పించినప్పుడు - కీర్తన 50:23.

భక్తుడైన దావీదును దేవుడు ఎందుకు అమితముగా ప్రేమించాడంటే ఆయన దినమునకు ఏడు మారులు స్తుఇంచుచూ వచ్చాడు ఎందుకనగా అవి దేవుని యొక్క న్యాయవిదులు కీర్తన 119: 164.



రెవ.డా॥ శ్రీమతి విజయాచిత్రాంజన్

భక్తుడైన యెహోషువా యెరుకో పట్టణమును జయించుటకు ముందు ప్రజలను, యాజకులను నియమ నిబంధనల ప్రకారము ఏర్పాటు చేసి యెరుకో పట్టణము చుట్టు బూరలు ఊదుచు, ప్రజలు కేకలు వేయుచు, స్తుతించుచు తిరిగినప్పుడు యెరుకో గోడలు కూలేను అని వ్రాయబడివుంది. స్తుతిలో చాలా శక్తి వుంది. అది గమనించే క్రైస్తవుడు దేవుని ఆత్మలో బలముగా నాటుకు పోతాడు. అందుకే సంఘములో ఆరాధనకుచాలా ప్రాముఖ్యత ఉన్నది. పరిశుద్ధుడైన దేవుడు ధూతలను సృష్టించి అందులో లూసిఫర్ ధూతను ఎక్కువగా ఇస్‌టపడ్డాడు కారణం లూసిఫర్ సంగీత విద్యాంసుడు యెహేజ్కేలు 28 : అధ్యాం చదవండి అయితే వాడి తలంపులను బట్టి పతనమాయెను.

స్తుతి అనేది చాల ప్రాముఖ్యమైనది. కనుక దావిదువలే స్తుతియించుటకు పూనుకోనుము.

ఈ దినాలందు స్తుతించేవారు తక్కువ. ప్రార్ధనాపరులు ఎక్కువ. ప్రార్ధనను నేను తక్కువగా చూచుటలేదు. ప్రార్ధన చెయ్యవద్దని వ్రాయుట లేదు. ప్రార్ధించేటప్పుడు కూడా మొదటిగా స్తుతియించకే ప్రార్ధన ప్రారంబిస్తారు. అదే స్తుతిలోవున్న అద్భుతం. స్తుతియించడం నేర్చుకో దేవుని దీవెనలు పొందుకో!

స్తుతి పాత్రుడు సౌజన్యంతో...

# నాలుగు రకములైన ఆరాధన

బ్రదర్ **జాషువా గూటం**
చర్చ్ ఆఫ్ క్రైస్ట్, కాకినాడ

ఒకనాడు యెరూషలేము నుండి శాస్త్రులును, పరిసయ్యులను యేసునొద్దకు వచ్చి, నీ శిష్యులు చేతులు కడుగుకొనకుండ భోజనము చేయుచున్నారే, వారెందు నిమిత్తము పెద్దల పారంపర్యాచారమున అతిక్రమించుచున్నారు? అని అడిగిరి. అందుకాయన - మీరును మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని ఆజ్ఞను ఎందుకు అతిక్రమించు చున్నారు?.... మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్థకము చేయుచున్నారు... మనుష్యులు కల్పించిన పద్ధతులు దేవుని ఉపదేశములే యని బోధించుచు మీరు నన్ను వ్యర్ధముగా ఆరాధించు చున్నారు అని యేసు వారిని హెచ్చరించెను.

నేటి క్రైస్తవలోకము నిజానికి ఆనాటి యూదులకు ఏమియును తీసిపోలేదు. యేసుక్రీస్తు కాలము నాటి యూదుల వలె నేడు క్రైస్తవ ఆరాధనలోనికి, ఆచరణలోనికి అనేకమైన పారంపర్యాచారములను తీసికొనివచ్చుట జరిగినది. భోజనము చేయుటకు ముందు చేతులు కడుగుకొనుట మంచిదే. అయితే చేతులు కడుగుకొనుటయే ఒక ఆరాధన క్రియగా చేయుట దోషము అగును. మనుష్యులు కల్పించిన సిద్ధాంతములు, బోధలు, ఆచారములు నేడు క్రైస్తవ లోకము నందెన్నియో ఉన్నవి. వాటన్నిటిని బట్టి మనము చేయు ఆరాధన నిజానికి ప్రయోజన శూన్యమైనది, పనికిరానిది, వ్యర్ధమైనది యని మనము గ్రహించవలెను. పెద్దల పారంపర్యాచారమును బట్టి మనము దేవుని వాక్యమును నిరర్ధకము చేయుచున్నాము అని యేసు చెప్పుచున్నాడు (మత్త 15:7-9).

గనుక మిత్రులారా, మీ ఆరాధన క్రమమును, మీ ఆరాధన క్రియలను ఒకసారి దేవుని వాక్యముతో సరిపోల్చి చూడుడి. వాక్య ప్రకారము లేకుండా, తరతరాల నుండి చేయుచున్న క్రియలు అందులో మీకు ఎన్నో కన్పడగలవు. అట్టివి లేనియెడల చాల సంతోషమేగాని, అట్టిని ఉన్న యెడల వాటిని తొలగించి, దేవుని వాక్యప్రకారము మీ ఆరాధన జరుగునట్లు చూడుడి. ఒకవేళ వాక్యము చెప్పుచున్న క్రియలను కొన్నిటిని మీరు జరిగించుటలేదేమో. వాటిని తప్పక మీరు చేయులాగున జాగ్రత్తపడుడి.

రెండవదిగా, మనము తెలియని ఆరాధనను కనుకొనగలము. అపొస్తలుడైన పౌలు ఒకసారి ఏథెన్సు అను పట్టణమునకు వెళ్లెను. ఆ పట్టణము విగ్రహములతో నిండియుండుట చూచినందున అతని ఆత్మ పరితాపము పట్ట లేక పోయెను. అపొ.కా. 17:22, 23 వచనములలో మన మీ విధముగ చదువగలము: "పౌలు అరెయొపగు మధ్యను నిలిచి చెప్పిన దేమనగా -- ఏథెన్సువారలారా, మీరు సమస్త విషయములలో అతిదేవతాభక్తి కలవారై యున్నట్లు నాకు కనబడుచున్నది. నేను సంచరించుచు మీదేవతా ప్రతిమలను చూచుచుండగా ఒక బలిపీఠము నాకు కనబడెను. దానిమీద తెలియబడని దేవునికి అని వ్రాయబడియున్నది. కాబట్టి మీరు తెలియక దేనియందు భక్తిని కలిగియున్నారో దానినే నేను మీకు ప్రచురపరచుచున్నాను.''

ఏథెన్సు పట్టణస్థులు భక్తిని కలిగియున్నారు. గాని వారు నిజదేవుని నెరుగనందున వారు "తెలియని ఆరాధనను'' జరుపుచున్నారు. అట్టివారి మూఢభక్తిని దేవుడు గౌరవించడు. మూఢనమ్మకము చొప్పున చేయు ఆరాధన దేవునికి ఇష్టము కాదు. "ధర్మ శాస్త్రము వినబడకుండ చెవిని తొలగించువాని ప్రార్థన హేయము'' అని సామెతలు 28:9 లో వ్రాయబడియున్నది. అందువలననే దేవుని యధార్ధముగా ఆరాధించు వారు, "ఆత్మతోను, సత్యముతోను ఆరాధింపవలెను'' అని ఆయన కోరుచున్నాడు. ఏథెన్సు వారివలె మనము చేయు తెలియని ఆరాధనను ఇకమీదట దేవుడు సహించడు. ఆయన ఇట్లు చెప్పుచున్నాడు: "ఆ అజ్ఞాన కాలములను దేవుడు చూచి, చూడనట్లుగా నుండెను; ఇప్పుడైతే అంతటను, అందరును మారుమనస్సు పొందవలెనని మనుష్యులకు ఆజ్ఞాపించుచున్నాడు'' (అపొ.కా.17:30)

**(ఇంకావుంది)**



# చాకిరేవు

- ఎడిటర్



# సహాయం చేసేవాళ్లా? కోరేవాళ్లా?

## మీరేకోవకు చెందినవారో సరిచూసుకోండి!

క్రైస్తవలోకంలో అత్యధిక శాతం వారు మునుపటి రోజుల్లో నిస్వార్థంగా ఇతరులకొరకు సమయాన్ని, ఆస్తుల్ని ఖర్చుపెట్టేవాళ్లు. తద్వారా ఆంధ్రాలోనే కాదుగానీ యావత్తు దేశంలో అధికశాతం మిషనరీ స్కూళ్ళు ఏర్పడ్డాయి. ఎందరో వాటిలో చదువుకొనే నేడు ఉన్నతాత్యున్నత స్థానాల్లో ఉన్నారనుట జగద్విదితం. నేనూ అటువంటి పాఠశాలలోనే చదివాను. అయితే తర్వాతి దినాల్లో "కొన్ని కుటుంబాలవారు" క్రైస్తవం తమసొంతాస్తి అన్నట్లు ఆంధ్రాలో తమ డామినేషన్‌ను కనబర్చారు. ఇప్పటికే కొంత వారి డామినేషన్ లేకపోలేదు. వారు వారి కుటుంబస్థులే గొప్ప సేవకులన్నట్లు విశ్వాసుల్లోనూ కొంత ఉందనుట వాస్తవదూరం కాదు. ఇప్పుడిప్పుడే బైబిల్లో జ్ఞాన విషయాలను మర్మాలను బయల్పరచు వారు కొందరు బయల్దేరుతూ వారికి సవాలుగా పరిణమిస్తున్నారు. అయితే ఎవరైనా తమ సొంతాధిక్యతలకు తావియ్యక వారికా జ్ఞానం, దాన్ని ప్రకటించుకొనే అవకాశం తమకు దేవుడిచ్చిందని గుర్తెరగాలి. అపుడే క్రైస్తవానికి ఒక అర్థం పరమార్థం ఉంటుందనుట అతిశయోక్తి కాదు. మనస్ఫూర్తిగా క్రీస్తును ప్రేమించు వారికి ఆస్తి తృణప్రాయంగానే కనపడుతుంది కాదంటారా? అయితే ఈ ఉపమానం మీకోసమే... మనరాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు నా యొద్దకొచ్చి - కనకరాజూ నీకే కోటిరూపాయ లివ్వాలనుకుంటు న్నాను తీసుకో అని ఇచ్చారనుకోండి. కోటితో నా పనులు, నాగొప్పలు ప్రదర్శించు కుంటే నాకంటే అజ్ఞాని ఇంకెవరూ లోకంలో ఉండరు. ఎందుకంటే రాష్ట్రాధినేతయే నన్నుప్రేమించి ఇచ్చుట ఆశ్చర్యమే. ఒకవేళ ఇస్తే దానికి కారణం నాపై ఆయనకున్న నమ్మకము. నా ద్వారా ఆయన సంకల్పాన్ని, ఆయన అనుకున్న పనులు నెరవేర్చు కొనుటకేనని నేను గ్రహించాలి. రాష్ట్రాధినేత కోటి రూపాయలు మాత్రమే ఇవ్వగలరా! కాదుకదా. ఎంతైనా ఇవ్వగల సమర్థులు. ఎంతైనా ఇవ్వగలిగిన రాష్ట్రాధినేతనే కలిగిన నాకు కోటి ఓ లెక్కలోకి రాదని గ్రహిస్తేనే నేను జ్ఞానిని. ఎందుకంటే కోటి రూపాయల కంటే రాష్ట్రాధినేత గొప్పవారు. క్రీస్తులో కూడా మనమలాగే ఆలోచించుట అలవర్చు కోవాలి. అందువల్ల క్రీస్తునే ఆశిస్తే మన కడవరకు ఆయనే ఎంతైనా ఇవ్వగలరు. అది ఎట్టి ఆధిక్యతైనా అధికారమైనా మన సొంతం చేయగలరు. అది తెలిసే గాబోలు దావీదు నీవు నాకుండగా లోకములోది ఏదీ అక్కరలేదని దేవునితో పలికినట్లు లేఖనాల్లో చూడగలము. ఆ లేఖనం ఈయుగ మందున్న మనకు బుద్ధికలుగుటకే దేవుడు బైబిల్లో వ్రాయించాడని గ్రహించాలి. ఆవిధంగా ఆలోచిస్తూ మన జీవితం సాగించాలి. అపుడే అపోస్తలులు చేసినట్లు సేవకోసం ఇవ్వబడినవేవైనా అవుసరత కలిగిన వారి వారి "అక్కరకొలదీ" అందరికీ సమంగా సర్దగలం. తద్వారా క్రీస్తుసేవ బహుఘనంగా జరుపగలం. ఒకనాటి మిషనరీలను గూర్చి ఇపుడు చెప్పుకుంటున్నాము. ఎందుకూ అని ఆలోచిస్తే లోకంలో అందుకెన్నో సాక్ష్యాలను వారు మిగిల్చి వెళ్ళారు. అవే వారిని గూర్చి నేడు సాక్ష్యం పలుకుతున్నాయి. మరి మన వంతుగా సాక్ష్యాలు మిగల్చాలి కదా. క్రీస్తుకొరకు మీ సాక్ష్యం (మీకొరకు కాదు) ఇప్పటికే లోకంలో ఉందా? లేకపోతే ఇప్పటినుండైనా ఉంచుటకు ప్రయత్నించండి! అదే మనకు ఆశీర్వాదం. ముందుతరం వారిని గూర్చి "క్రైస్తవేతరులు" ఎటువంటి సాక్ష్యం పలికారో మనగూర్చి కూడా ఈతరం "క్రైస్తవేతరులు" అటువంటి సాక్ష్యం పలుకగలగాలి. అపుడే క్రీస్తులో మన ఫలించినట్లు. ఆ ఫలాలు భవిష్యత్ సేవకు విత్తనాలని గ్రహించాలి. అట్టి సేవే లోకంలో మనకూ వ్యక్తిగత గుర్తింపునిస్తుందనుట అతిశయోక్తి కాదు. క్రైస్తవులంటే పెట్టేవాళ్ళే గాని తినేటోళ్ళు మాత్రం కాదని లోకం మనకు సాక్ష్యమివ్వాలి. ఆ సాక్ష్యం లోకంలో మారుమ్రోగాలి! ప్రతిధ్వనించాలి!! ఏమంటారు?

## సహోదరికి అనారోగ్యం! ప్రార్థించి సహకరించరూ!!



పెదగంట్యాడ, గాజువాక : సిస్టర్ బాణాల చంద్రావతి క్రీస్తు సువార్తలో ప్రభువు ఆమెకు అప్పగించిన మేరలో వాడబడుతున్నారు. ఈ మధ్య కాలంలో శారీరక ఆనారోగ్యంచే బాధపడుతున్నారు. ఆమె మరలా బలపడి సువార్తా పరిచర్యలో బలంగా వాడబడేట్లు అందరూ ప్రార్థించాలని, వీలున్నంత మట్టుకు సహకరించాలని ఆమెను ఆయా ప్రాంతాల్లో అభిమానించే వారందురూ కోరుతున్నారు. ఆమెకు ఊపిరితిత్తుల కేన్సర్. అందుకు తగిన సొమ్ము చేతిలో లేదాయె. ఆమెకు అవుసరమైన వైద్య సదుపాయాలు అందించగల దాతల కోసం వేచి ఉన్నారు. అంతటి అనారోగ్యంలోను సేవా పరిచర్య జరిగిస్తున్న ఆమె సంకల్పాన్ని చూచిన వారెవరైనా ప్రశంశించకుండా ఉండలేరు. ప్రభువు తగు సహాయం ఆమెకు దయచేయాలని కోరుతున్నాం. సహాయం ఆమెకు దయచేయాలని కోరుతున్నాం. సహాయంచేయ ఉద్దేశం ఉన్నవారెవరైనా ఈ అడ్రసుకు తమ సహాయం పంపవలెనని అభ్యర్థన. డోర్ నెం : 14-16-19/1, నేతాజీ కోలనీ, పెదగంట్యాడ మండలం, విశాఖ-44, సెల్ : 99663 60264.

*ఈమె విషయంలో చొరవచూపి "క్రైస్తవనాడు" దృష్టికి తీసుకొచ్చి ప్రకటింపజేసిన స్థానిక "క్రీస్తు సమాజం" కాపరి బ్రదర్ కె.యు.యం. ఆచారి ఎంతైనా అభినందనీయులే!*

**దాతలెవరైనా సిస్టర్ చంద్రావతి విషయమై సహకరించుటకు, మరిన్ని వివరాలకై బ్రదర్ కె.యు.యం.ఆచారిని 9247584184 క్రైస్తవనాడును కూడా సంప్రదించవచ్చు.**



## క్రైస్తవ సత్య గ్రంథశాల

పంతులు గారి మేడ, లతా హాస్పిటల్ ప్రక్కసందులో, పాత గాజువాక-26.

మా వద్ద : అన్ని రకాల బైబిల్స్ క్రైస్తవ భక్తి గీతాలు, భక్తుల చరిత్రలు ప్రభు రాత్రి సంస్కారపు ద్రాక్షరసము క్యాసెట్స్, సి.డిలు & డి.వి.డిలు, వి.సి.డి.లు వాక్యపు స్టికర్స్, కీచైన్స్ మరియు కాపరులకు విశ్వాసులకు కావలసిన ఆధ్యాత్మికమైన అన్ని పుస్తకాలు లభించును

వివరములకు : పాస్టర్ జె.ఆనందరావు. ఫోన్ : 0891-6993019

సెల్ : 9705340622

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును

### సైన్స్

- దున్నిన నేలలో ఉష్ణోగ్రత "మొక్కల వేళ్ళ శ్వాసక్రియలకు తోడ్పడుతుంది.
- నేలమెత్తగా మృదువుగా ఉంటే ఉపయోగం "వైశాల్యం పెరిగి, ఆ నేలలో ఎక్కువ నీరునిల్వ ఉంటుంది.
- పంట పండించేముందు మొట్టమొదటిసారిగా చేసే వ్యవసాయపు సాగు పని "దుక్కిదున్నడం".
- వలయంగుండా విద్యుత్ ప్రవహింపచేయటానికి ఘటంచేయగల పనిని "విద్యుచ్ఛాలక బలం " అంటారు.

### రాజ్యాంగం

- మనదేశంలో స్థానిక సంస్థల పితామహుడు లార్డ్‌రిప్పన్.
- బంధుత్వం సమాజాన్ని సృష్టిస్తే, సమాజం రాజ్యాన్ని సృష్టించింది.మెకైవర్.
- రాజకీయ సార్వభౌమత్వ సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది. "జాన్‌లాక్".
- భారత రాజ్యాంగప్రవేశిక బట్టి భారత రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు "న్యాయం,స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం".
- ప్రవేశికలో 42వ సవరణ ద్వారా చేర్చిన అంశాలు "సామ్యవాద, లౌకిక, జాతీయ, సమైక్యత."
- 42వ రాజ్యాంగ సవరణ జరిగిన సంవత్సరం "1976".


### మనదేశం

- అత్యంత ఎత్తైన ద్వారం ఢిల్లీ సమీపములో గల ఫతేపూర్ సిక్రి కోటలోని 176అడుగుల ఎత్తైన బులంద్ దర్వాజ్
- అత్యంత పొడవైన రైల్వే ప్లాట్ ఫారమ్- ఖరగ్‌పూర్.(833 మీ.)
- అత్యంత జనాభా కలిగిన రాష్ట్రం ఉత్తర ప్రదేశ్
- అత్యధికుల అక్షరాస్యుల రాష్ట్రం కేరళ
- ఎత్తైన విమానాశ్రయం లడఖ్‌లోని లే విమానాశ్రయం
- అత్యంత రద్దీగల విమానాశ్రయం సహార్ (ముంబాయ్)
- అత్యంత ఎత్తైన డామ్ భాక్రాడామ్

### జి.కె.

- భారతప్రభుత్వ చట్టం 1919 లో భారతదేశంలో మొదటిసారిగా రాష్ట్రశాసనసభలలో మహమ్మదీయులకు ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేసింది.
- భారత రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుకు కారణం క్యాబినెట్ మిషన్. రాజ్యాంగ ప్రవేశికను42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా సవరించారు.
- భారత రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం 1946, డిసెంబరు 9న జరిగింది.

## పాస్టర్ ముసుగులో మోసగాడు



ఇతడెక్కడ కనబడినా దగ్గర్లోనున్న పోలీసు వారికి అప్పగించండి. క్రైస్తవనాడుకు తెలియపర్చండి. ఇతగాడి విషయమై విశాఖలో పోలీసు దృష్టికి తీసుకెళ్ళడమైనది.
(పూర్తి వివరాలు 1-15 మే క్రైస్తవనాడు సంచికలో ఇవ్వబడ్డాయి)

FREE BIBLE BOOKS

WRITE / SMS TODAY

S.VIJAYA PRAKASH
58-11-18, Sanjeevayya Nagar
Rajahmundry-533105.
Phone: 0883-2463541
Cell : 9346952065

# ప్రభువు రాత్రి బల్ల

పాస్టర్. సుభాకర్ మేకల

వీరు అపోస్తలుల భోధయందును, సహవాసమందును రొట్టె విరుచుటయందును ప్రార్ధన చేయుట యందును ఎడతెగక యుండిరి. - అపో. 2:42.

ప్రియ దేవుని బిడ్డలారా! క్రీస్తు యేసు నందు మీరు క్షేమాభివృద్ధినొందుచున్నారని నమ్ముచున్నాను. గత కొంత కాలంగా సహవాసము దాని ప్రాధాన్యతను ధ్యానించడం జరిగింది. అది అపోస్తులుల కాలంలోనున్న విశ్వాసులు ఎట్టిరీతిగా నున్నారో దేవుని వాక్యం స్పష్టంగా తెలియజేయుచున్నది. ఈ ద్యానంలో ప్రభువు బల్ల దాని ప్రాధ్యాన్యతను ధ్యానిద్దాము.

ఆదిమ సంఘంలో విశ్వాసులు ప్రభువు బల్లకు మొదటి స్థానం ఇచ్చారు. వారు భోజనమునకు ముందు, ప్రభువు బల్లను సమీపించడం మనం గమనించగలం. ఈ రెండింటి కలయకను... **(AGAPE)** అనగా ప్రేమ విందు **(LOVE FEAST)** అని అనేవారు. ఈ పదమునకు సహోదర ప్రేమ **(BROTHERLY LOVE)** వాత్సల్యము **(AFFECTION)** దయాళుత్వము **(BENEVOLELCE)** అను పర్యాయ పదాలు ఉన్నవి కావున విశ్వాసులందరు సహవాసములో ఎడతెగక ఈ కార్యమును చేయుచు సమీష్టిగా నుండేవారు. కాని ఇది అలాగు జరుగుచుండగా అనేక సమస్యలు రావడం ప్రారంభించాయి. పౌలు ఈ విషయమును కొరింధీయులకు వ్రాస్తూ వివరించడం జరిగింది.

మీరందరూ కూడి వచ్చుచుండగా మీరు ప్రభువు రాత్రి భోజనం చేయుట సాధ్యము కాదు. - 1 కొరింధీ 11:20.

కొరింధీలో నున్న వారే కాదు కాని, ఆ దినాలకి ఈ దినములలోను విశ్వాసములలోను విశ్వాసులందరికీ ఇదే సమస్యగా మారింది. ప్రభువు రాత్రి బల్లను గూర్చిన అవగాహన లోపమే దీనికి కారణ అని గ్రహించగలుగుచున్నరు. ఈ విషయంలో ఒకరు సరిచేయబడాలంటే దేవుని లేఖనములను క్షుణ్ణంగా పరిశీలించాలి.

పిమ్మట ఆయన రొట్టె పట్టుకొని కృతజ్ఞతాస్తుతులు చెల్లించి దాని విరిచి, వారికిచ్చి - ఇది మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము, నన్ను జ్ఞాపకము చేసుకొనుటకు దీనిని చేయుడని చెప్పెను. ఆ ప్రకారం భోజనం తరువాత ఆయన గిన్నయు పట్టుకొని ఈ గిన్నె మీ కొరకు చిందింపబడుచున్న నా రక్షము వలననైన క్రొత్త నిబంధన - లూకా 22 : 19,20.

ప్రభువైన యేసు శిలువలో చనిపోకముందు తన శిష్యులతో చివరిసారిగా భోజనమునకు (వస్కానాచరించుటకు) కూర్చుండగా పలికిన దివ్వఆక్కులివి. మీ కొరకు ఇయ్యబడుచున్న నా శరీరము - అనగా మానవుల పాపముల కొరకు వారికి బదులుగా మీరు నీతిమంతులుగా చేయుబడునట్లు తన శరీరమును మనుష్యుల చేతికి అప్పగించుకొనెను. మనకు మారుగా తన్నుతాను స్వేచ్ఛార్పణముగా అప్పగించుకొనెను.

విరిచి గాయపరచబడు, నలుగగొట్టబడు, వేదనకు లోనగు అనగా మన పాపముల కొరకు నలుగగొట్టబడి గాయపరచబడి శిలువ వేదన సహించుచు మన స్థానమున ప్రాయిశ్చిత్తబలిగా మారుటను యేసు తన శిష్యలకు తెలియజేయుచున్నాడు.

నన్ను జ్ఞాపకం చేసుకొనుటకు దీనిని చేయుడి - మరణమును మీ పట్ల నేను కలిగియున్న ప్రేమను, అనగా శిలువ సహితము లెక్కచేయక, మీరు దేవునితో సమాదాన పడునట్లు నన్ను నేను అప్పగించుకొనిన విధానమును జ్ఞాపకార్థముగా (ఉత్సవముగా) ఆచరించండి. ఆ రాత్రి కాల సమయంలో శిష్యులు యేసు చెప్పినట్లు చేయుటయే కాదు కాని సంఘము అన్ని కాలములలో అనగా క్రీస్తు యేసు రెండవ రాకడ వరకు దీనిని పాటించాలి. కావున ప్రభువు రాత్రి బల్ల ఆచరముగా కాక నిత్య నిబందనగా (సంఘము భూమి మీద నున్నంతకాలము) క్రీస్తు యేసు మరణ పునరుద్దానమును విశ్వాసులు ఉత్సవముగా ఆచరించాలి.

కావున ఒక విశ్వాసి అనగా క్రీస్తు స్వరక్షకునిగా అంగీకరించి ఆయన శిలువలో తన స్థానమందు చనిపోవుట ద్వారా తాను ఇప్పుడు బాని సత్వము నుండి మరణ భయముల నుండి విడిపించబడెనని విశ్వసించి, ఆయన మరణపునదుత్థానము వలన నీతిమంతునిగా చెయబడునని తండ్రియైన దేవునితో సమాదానపడెనని, ఒకడు విశ్వసించి ఆయన మరణ పునరుత్థానము వలన కలిగిన తన స్థానమునకు కేవలము క్రీస్తే ఆధారమని, తన హృదయమందు రూఢిగా నమ్ముచు ప్రభు రాత్రి బల్లను సమీపించెను.

ఆధునిక మానవుడు, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా తన నడవడికను మార్చుకొంటున్న ఈ కంప్యూటర్ యుగంలో ప్రభురాత్రి బల్లను కేవలము ఆచారముగా పాటించు క్రైస్తవులు అధికముగానే ఉన్నారనుటలో సందేహం లేదు. ప్రభువు రాత్రి బల్ల (రొట్టె విరవడం) సమీపించేటప్పుడు ఒక విశ్వాసికి ఎంతో సిద్దపాటు అవసరం. ప్రస్తుత కాలమందు సంఘములో ఉన్న ఆరాధన క్రమంలో ఎంతో తొందరగా ముగించుకొని ఇంటికి వెళ్ళదామా అని ఆలోచనలో బల్లను సమీపించడంలో అనేక లోపాలే మనం చూస్తున్నాము.

(ఇంకావుంది)

# క్రీస్తు పరులు కాదు ! ఆస్తిపరులు వీరు

క్రీస్తు, అపోస్తలులు, నాడున్న శిష్యుల్లా నేడున్న కొన్ని మినిస్ట్రీల అధిపతులు పరిచర్యలు చేస్తే ప్రభుత్వాలు వీరి నెప్పుడో గుర్తించి సత్కరించేవి. వీరి సేవలు సాటి క్రైస్తవులకే మింగుడుపడవు. మరి ప్రభుత్వాలెందుకు గుర్తిస్తాయి. ప్రొద్దున లేచిన దగ్గరనుండి ఏ విదేశీయుని బుట్టలో వేద్దామా అన్న ఆలోచనలతోనే ఉంటారట. ఎవరైనా వీరి బుట్టలో పడితే అప్పటివరకు అనామకులైన వీరు కోటీశ్వరులైనట్లే. ఇక సేవ ఉండదు. అంతా సేవ్! సేవ్!! సేవే!!! అప్పటి వరకు వీరి కందని విలాసవంతమైన బ్రతుకు అప్పటి నుండి మీరి ముంగిట్లో కొస్తుంది. వీరు, వీరి కుటుంబాలు యేసు పేరున చేసేది మాజాలే!? మార్కెట్లో కొత్తరకం కారు దిగితే వీరిదగ్గరే. కార్లే కాదుగాని ఎదైనా ముందు వీరిదగ్గరే కన్పడుతుంది. అపార్ట్‌మెంట్లు, ఎకరాలకు ఎకరాలు భూముకొనుగోళ్ళు చేస్తారు. వాటి రిజిస్ట్రేషన్లకే వీరి సమయం అంతా వృధా చేస్తూ సంబంధిత ఆఫీసులచుట్టూ తిరుగుతూ పరిచర్యకైవాడాల్సిన సమయాన్ని వృధా చేస్తుంటారు. సేవకై దేవుడు వీరికిచ్చిన విలువనంతటిని భ్రష్టుపట్టిస్తారు. ఆంధ్రా అంతటా ఇటువంటి వారెందరో గలరని క్రైస్తవలోకం కోడైకూస్తోంది. వీలును బట్టి వివరాలు ఇవ్వబడాతాయి. చదివిన వారు తమ జీవితాలు క్రీస్తుకోరకు మాత్రమే మలచుకోవాలనే సదుద్దేశ్యమే మాది. ముందుగా విశాఖనుండే మొదలుపెడతాం. మినిస్ట్రీపేరున వీరు కూర్చుకొన్నది క్రీస్తునా? ఆస్తినా? ఇట్టే గ్రహించొచ్చు. ఆస్తులు కూర్చుకోవడం తప్పని మా అభిప్రాయం గాదు. అవి కేవలం వీరి ఉద్యోగ, వ్యాపారాలవల్ల సంపాదించుకొంటే.... ప్రభుత్వదృష్టిలోను, ప్రజల దృష్టిలోను యదార్ధమైతే క్రీస్తుకు మహిమ. క్రీస్తు సువార్త చెయ్యమని విదేశీయులైనా, స్వదేశస్థులైనా ఇచ్చింది. వీరికి ఆస్తులుగా మారుటకు కాదని గుర్తెరగాలంటున్న వారికి వీరేం సమాధానం చెబుతారు? ఆలోచించండి! అన్ని వివరణలు వాక్యానుసారంగా సంచలనాలకు మారుపేరుగా ఉంటాయి, చదవండి, చదివించండి. క్రీస్తు పరిచర్యకు ఆటంకులెవరో వాక్యానుసారంగా గ్రహించండి. అటువంటి వారందరూ పరిచర్యను బలపర్చే వారిగా మారాలని ప్రార్థించండి.

దనవంతులు (ఆస్తిపరులు) పరలోక రాజ్యములో ప్రవేశించుట దుర్లభమని "నిశ్చయముగా" మీతో చెప్పుచున్నాను. (మత్తయి 19:23)

పై వచనం లో ధనవంతుడు అనే ఉంది. క్రైస్తవుడు లేక ఇతరులని లేదు. ఇతరులు బైబిలును చదువుటకు అవకాశం బహుస్వల్పం. కాబట్టి చదివిన మనమే క్రీస్తువారమవాలి. ఆస్తివారమవకూడదని గ్రహించుకుందాం. క్రీస్తును, ఆస్తిని సమానంగా చూడరాదు. దేవుడిచ్చిన ఆస్తి ఎంతున్ననూ అది కేవలం క్రీస్తురాజ్య విస్తరణకొరకేయని గ్రహించుట అవశ్యం. తద్వారా తండ్రియైన దేవుని చిత్తాన్ని నెరవేర్చుటేయని లేఖనాలు సాక్ష్యమిస్తున్నాయి. ఏమీ లేని మనకు అన్ని సమకూర్చిన దేవునికి మనం చేసిందేమిటి? చేస్తున్నదేమిటని ప్రశ్నించుకుంటూ సరిచేసుకోవాలి. అదే మనకు మన కుటుంబాలకు ఆశీర్వాదకారణమౌతుంది. మన జీవిత సాక్ష్యులైనారు. అప్పటి నుండి కొందరు మాత్రమే సాక్ష్యంగా ఇప్పటి వరకు కనబడుతున్నారు. మన బ్రతుకులు మన తరం వారికి మన తర్వాత తరాలవారికి క్రీస్తుకు సాక్ష్యులుగా కనబడాలని ఆశిస్తూ పరిచర్య జరిగిద్దాం. దేవుడే మనకు తగు సహాయం దయచేయును.

-వైకెయార్

## కొనసాగిన యేసేపు యొక్క విధేయత

**వాక్య భాగం : మత్తయి సువార్త 2:21**

అప్పుడతడు లేచి శిశువును తల్లిని తోడ్కొని ఇశ్రాయేలు దేశమునకు వచ్చెను. మొట్ట మొదటి నుండి (ప్రారంభం నుండి) దేవుడు యేసేపుతో ఎన్నో విషయాలను గురించి మాట్లాడుచుండెను. దేవుడు చెప్పిన వాటన్నిటికి యేసేపు విధేయత చూపించ వలెనని దేవుడు ఆశించెను. దేవుడు అటువంటి విధేయతనే మన దగ్గర నుండి కోరుచున్నాడు. ప్రస్తుత ప్రపంచంలో విశ్వాసులలో అనేకులు దేవునికి విధేయత చూపించుటకు చాలా కష్టపడుచున్నారు. నీవు కూడా అదే పరిస్థితిలో ఉఆన్నవా? నీవు దేవునికి విధేయత చూపించలేకపోయినట్లయితే నిన్ను నీవు మార్చుకొన లేవు. నీ బట్టి నీవు మారలేవు. దేవుడొక్కడే నీలో నిజమైన మార్పు తీసుకొని రాగలడు. నీవు ఈ సంవత్సరం ప్రారంభదినాలలో ఉన్నావు. ఒకవేళ నీవు దేవునికి విధేయత చూపించ కుండా గత సంవత్సర మంతయు పాడు చేసుకుని ఉన్నావేమో, వచ్చే దినాలలో అనగా ఈ సంవత్సరంలో దేవుడు చూపే సంవత్సరంగా ఉండేటట్లు నీవు దేవునికి విధేయుడగునట్లు దేవుని సమాయమును వేడుకొనుము. నిశ్చయముగా దేవుడు నీకు తన కృపను అనుగ్రహించి నీవు దేవునికి విధేయుడవునట్లు చేయును.

విధేయత అంత సులభమైనది కాదు. అది మన హృదయములను భాద భరితము చేసి మనలను దుఃఖించునట్లు చేయును. నిజమైన సంతోషము దేవునికి విధేయులము అయినప్పుడే లభించును. ఈ సంతోషము పొందగలిగేటట్లు ఈ సంవత్సరము యొక్క ప్రారంభ దినాలలో ఒక తీర్మాణము చేయుము. రాబోవు దినాలలో నీ కృపను అనుగ్రహించి నీకు విధేయుడనై ఉండేటట్లు సమాయముచేయమని దేవుని ప్రార్థించెదము.

ఈ మాసపు ఆలోచన : విధేయుత నిన్ను దేవునికి సన్నిహితముగా చేయును. అవిధేయత నిన్ను దేవునికి దూరముగా చేయును.

నేడు క్రైస్తవసామ్రాజ్యాన్ని దిశ దిశలా చాటిచెప్పే మేటి వార్తాపత్రిక ఈ క్రైస్తవనాడు చదవాలిమీరు. దీవించబడాలి మీరు. అలనాడు అబ్రహామును ఆశీర్వదించిన-ఆ ఆరాధ్యదైవము, మరునాడు తన ఇల్లంతటిలో నమ్మకమైనవాడుగా మోషేను ఎన్నుకొన్న-రాజాధి రాజు. ఈనాడు నిన్నుకూడా తన సామ్రాజ్యాన్ని నడిపించడానికి ఈ పత్రికద్వారా పిలుస్తున్నాడు. ఆ దేవాది దేవుని సేవకుడిగా నేటి యుగసంబంధమైన దేవతను-ఎదిరిస్తూ-వాక్యమనే కత్తిపట్టి-ఆత్మలను రక్షిస్తూ ఆనందాలు పంచిపెట్టుతూ క్రైస్తవ కదనరంగాన్ని-కదిలించు. కథానాయకుడిగా మరపించు ఆనాటి-అబ్రహాము-ఇస్సాకు-యాకోబులను. సమాధానమనే కత్తితో సాధించు-సర్వలోకాన్ని. ప్రేమ అనే ఆయుధముతో-జయించు యీ ప్రపంచాన్ని. క్రైస్తవనాడుతో-కదిలించు క్రైస్తవ జనాంగాన్ని.



రెవ. డా. జె. ప్రేమ్‌చంద్

# మీ ప్రశ్న - ఎడిటర్ జవాబు

ప్రభువునందు ప్రియులకు ! అనేక ప్రాంతీయులు వారి సందేహాలు, విభిన్న ఆలోచనలవల్ల ఉత్పన్నమయ్యే అనేక సంశయాలను నాతో అనేక విధాలుగా పంచుకుంటూ జవాబు రాబట్టాలని ఆశిస్తున్నారు. వాటినే ప్రశ్నలుగా ఇస్తూ వాటికి నా జవాబులు వరుసగా మరనేకులు ఎరుగుతూ ప్రభువునందు బలపడాలని ఆశిస్తున్నాను. అందుకు నిదర్శనమే ఈ శీర్షిక. మీమీ ప్రశ్నలు కూడా సంధించండి! తగు విధంగా జవాబు పొందండి!!

★ సరిగా ప్రత్యుత్తరమిచ్చినవానికి దాని వలన సంతోషము పుట్టును సమయోచితమైన మాట ఎంత మనోహరము.

ప్రశ్న: మరెందుకు కొందరు తమ బ్రతుకులు, కుటుంబస్తుల బ్రతుకులు లోకానికి గొప్పగా కనబడాలని అనేక విధాల తాపత్రయపడుతుంటారు?

**జవాబు: ఒకటే కారణం? "అవిశ్వాసం." ఎందుకని మీకాశ్చర్యం కల్గుతోందా? అయితే చిత్తగించండి.... ఏమీలేనీ తమను ఇంత ఉన్నతస్థితికి దేవుడు తీసుకెళ్ళాడని బహిరంగ సాక్షాలనేకం ఇచ్చుకుంటున్నవారు వారి పిల్లలను వారిలాగే దేవుడు చేయలేడా? ఆలోచించండి. వీరినలా మార్చిన దేవుడు వీరి కుటుంబాన్ని అలా మార్చలేరన్న అపనమ్మకమెందుకు? మన విషయమైనా, మన పిల్లల విషయమైనా దేవుని శక్తి ప్రణాళిక మారదు. ఆయన మార్పులేని దేవుడు. వీరి ఆలోచనలే మారిపోయి సొంత ప్రణాళికలతో దేవునికి దూరస్థులైపోతుంటారని బైబిలు ఎరిగిన వారెందరో బాధపడ్తు చెప్పుట మీ చెవిన పడలేదా? అందువల్ల మరోసారి చెప్తున్నాను. *మీ కుటుంబాలకు బైబిలు నేర్పండి; వారికి బ్రతుకు ఎట్లో దేవుడే నేర్పుతాడు.* నమ్మాలిమరి! విశ్వాసమంటే అదే. ఇంతకు మునుపటి సంచికల్లోను ఇదే భావమొచ్చునట్లు అనేక రచనలు దేవుడు నాచే వ్రాయించారు. క్రైస్తవనాడు పాత పేపర్లు ఎ4 సైజులో మొదటి రెండు సంవత్సరాలవి విడి విడిగా ఉన్నాయి. పోస్టేజీతో కలిపి ఒక్కసంవత్సరం పేపర్లు (జెరాక్సు కాపీలు) స్పైరల్ బైండింగ్‌తో కలిపి రూ400లు మాత్రమే. రప్పించుకొని దేవుని జ్ఞానపు లోతుల్ని ఎరుగుతూ బిడ్డలకు నేర్పుతూ ప్రభువులో బలపడండి. "సిరి"లో కాకుండా "దేవుని"లో బలపడండి. అదే మనకు "ఆశీర్వాదం." దేవునిలో బలపడుతుంటే యదార్థమైన "సిరి" దానంతటదే వస్తుంది. ఇది బైబిలు మాట. అపుడు లోకంలో ఘనత మనకు అలాగే వస్తుంది. ఆమేన్.**

ప్రశ్న: ఆశీర్వాదం పత్రిక ఎలా ఉంటుంది?

**జవాబు: ఆశీర్వాదంగానే ఉంటుందనుటలో సందేహమేలేదు చూస్తారుగా.**

ప్రశ్న: ఆశీర్వాదం స్లోగన్ "బాల్యంనుండి వార్ధక్యం" వరకు అని ఉంది, అలాగే ఉంటుందా?

**జవాబు: తప్పక అలాగే ఉంటుంది. సర్వలోకులకు తండ్రియైన దేవుడొక్కడే. కాబట్టి దేవుని పిల్లలందరికి సత్యాలను మాత్రమే బయల్పరస్తుంది ఆశీర్వాదం. అసత్యాలు. అసంబద్దాలు రాకుండునట్లు జాగ్రత్త పడుతూ దేవుని వేడుతున్నాము. బాల్యపు చదువులనుండి వార్ధక్యంలో ఉన్న వారందరినీ అలరించేట్లు ఆశీర్వాదం ఉంటుంది. మత కుల జాతి బేధాలు లేకుండా ఆశీర్వాదం అందరికీ నచ్చేట్లు ఉంటుందని భరోసా ఇస్తున్నాం. ప్రతి పత్రిక దాచుకొనే విధంగా వస్తుంది. అందున్న అంశాల్లో అధిక శాతం అలాంటివి మరి! ఏవి ఎంతున్నను యేసుక్రీస్తును మహిమ పర్చుటలో ఆశీర్వాదం ప్రతి పత్రిక ముందుంటుందని నేను భరోసా ఇస్తున్నాను. చూసి మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.**

ప్రశ్న: క్రైస్తవేతరులను గూర్చి వారు కొలిచే దేవుళ్ళనుకునే వారిని గూర్చి వ్రాస్తారా?

**జవాబు: తినబోతూ రుచి అడుగుటేల? కొన్ని దినాలే ఓపిక పట్టండి.**

ప్రశ్న: క్రైస్తవనాడు పరిస్థితేంటి?

**జవాబు: మునుపటికంటే ఇప్పటిది మరింతగా మిమ్మల్ని ప్రభువు వాక్య వివరణల్తో ఘనంగా అలరిస్తుంది. ఆ వరవడి అప్రతిహతంగా సాగాల్సిందే క్రైస్తవనాడు ప్రభువు సేవలో "సంపూర్ణంగా" పాలుపంచుకోబోతోంది. కొత్త పోకడలు పోబోతుంది చూస్తుండండి. అనేకులకు సహాయకారిగా ఉండబోతుంది. దానికి తండ్రియైన దేవుడు ఆయన కుమారులైన యేసుక్రీస్తు సహాయకారాల వలన వచ్చే ఆశీర్వాదం కారణం కాబోతోంది.**

# క్రైస్తవులపై దాడులు అరికట్టాలి: సీఎస్‌డబ్ల్యూ

లండన్: భారత్‌లో క్రైస్తవులు, చర్చిలపై వరుసగా జరుగుతున్న దాడులను ఇక్కడి ఓ మానవ హక్కుల సంస్థ తీవ్రంగా ఖండించింది. దాడులను నిరోదించేందుకు భారత ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకునేలా చూడాలని యూరోపియన్ కమిషన్‌ను కోరింది.

'భారత్‌లోని ఒరిస్సా రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న సంఘటనల దృష్ట్యా సోమవారం జరగనున్న ఈయూ సదస్సులో ఈ అంశాన్ని ప్రస్తావించాలని యూరోపియన్ నేతలను కోరాం. అలాగే దీనిపై భారత ప్రభుత్వం సరైన చర్యలు తీసుకునేలా విజ్ఞప్తి చేయాలని వారికి సూచించాం' అని యూరోపియన్ యూనియన్ (ఇయూ) అధ్యక్షుడు జోస్ మాన్యూల్ బర్రొసో, కమిషనర్ ఫెరీరోవాల్డ్‌నర్, ప్రధాన కార్యదర్శి సోలనాలకు క్రిస్టియన్ సాలిడిటరీ వరల్డ్‌వైడ్ (సీఎస్‌డబ్ల్యూ) సంస్థ అడ్వొకేసీ డైరెక్టర్ టినా లాంబర్డ్ ఓ లేఖ పంపారు. ఒరిస్సాలో చర్చిలపై మరోమారు దాడులు జరిగాయన్న వార్తలు వెలువడిన నేపథ్యంలో ఆమె ఈ చర్య చేపట్టేరు. ఈయూ-భాకత్‌ల మధ్య 2005లో కుదిరిన వ్యూహాత్మక భాగస్వామ్య సంయుక్త కార్యాచరణ ప్రణాళికలో మానవహక్కుల పరిరక్షణ, ఇరు దేశాల మధ్య నిరంతల చర్చలు కూడా ఓ భాగమని ఈ లేఖలో ఆమె గుర్తుచేశారు.

భారత్‌లో క్రైస్తవులను కాపాడాలంటూ తొలుత అక్కడ జరుగుతున్న అల్లర్లను అదుపులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే హింసకు పాల్పడుతున్న, దాన్ని ప్రోత్సహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అంతవరకూ ఒరిస్సాలోని కొంధొమాల్ జిల్లా హింసతో అట్టుడుకుతూనే ఉంటుందని లేఖలో ఆమె పేర్కొన్నారు.

# రక్షణార్థమైన దు:ఖము



**డా॥ అరుణ్ కుమార్ కె. మహంతి,**
డైరెక్టర్, ఎ.ఎం.జి.

విశ్వాస జీవితములో రక్షణార్థమైన దు:ఖము ఎంతో ప్రాముఖ్యము. 2 కొరింధీ 7:10,11లో ఈ విధముగా ఉన్నది. దైవచిత్తానుసారమైన దు:ఖము.... ఈ వాక్యమును బట్టి రక్షణార్థమైన దు:ఖము ఏవిధముగా మనలను మార్చుతుందో పై వాక్యములో గమనించగలము. మీరు ఈ దు:ఖము కలిగియున్నారా? నెహెమ్యా 8:8,9లలో... వారు దేవుని గ్రంథమును స్పష్టముగా చదివి జనులందరు ధర్మశాస్త్రపు మాటలు విని ఏడ్వ మొదలుపెట్టి.... అని ఉన్నది.

**1) వారు దేవుడు లేకుండా జీవించుచున్నారు :**

వారు దేవుడు లేకుండా ఉన్నప్పుడు వారి స్థితి దేవునికి వ్యతిరేకముగా ఉన్నప్పుడు ఆ దేవుని మాటలు విని దు:ఖపడుచున్నారు. వాక్యములో ఎంతోమంది దేవుడు లేకుండా జీవించి దేవుని దూరముగా జీవించి తిరిగి పశ్చాత్తాపము చెల్లించినవారు కొందరు ఉన్నారు. వారు కూడా దేవుని దగ్గరకు రావటానికి పశ్చాత్తాపము చెందుచున్నారు.

(ఎ) యిర్మీయా 3:21లో ఇశ్రాయేలీయులు యెహోవాను మరచినందున వారు చేయు రోదనను చూడుడి అని ఉన్నది. వారు దేవునికి దగ్గరగా రావటానికి రోదనము చేయుచున్నారు. అందుకే మన జీవితములో కూడా ఈ అనుభవము తప్పకుండా ఉండవలెను.

(బి) లూకా 22:61,62లలో - నేడు కోడి కూయక మునుపు నీవు నన్ను ముమ్మారు ఎరుగనందువని ప్రభువు తనతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొని వెలుపలికి పోయి సంతాపపడి ఏడ్చెను అని ఉన్నది. దేవునికి దగ్గరగా రావటినికి మనం చేసే ప్రయత్నమే కన్నీటి ప్రార్ధన. మనం కూడా ఈ విధముగా దేవునికి దగ్గరకు రావాలి.

(సి) లూకా 23:42లో.... నన్ను జ్ఞాపకము చేసుకొనుమని.... యేడను అడుగుచున్నాడు. అంటే ఆయన సిలువలో పశ్చాత్తాపము చెందుచున్నాడు. దేవునితో తిరిగా సమాధానపడుచున్నాడు. దేవుడు మనయొక్క మనవి ఆలకించవలెనంటే తప్పకుండా ఆయనతో సమాధాన పడవలెను.

**2) వారు తమ పాపమును గుర్తించినారు :**

వారు ఏడ్వటానికి కారణము ఏమిటంటే వారు తమ పాపములను గుర్తించినారు. అవును ఇది ఎంతో ప్రాముఖ్యమైన విషయము. వాక్యములో చాలామంది "నేను పాము చేసితిని" అని దేవుని యొదుట ఒప్పుకొన్నారు. మనంకూడా దేవునితో తిరిగి సంబంధం కలిగి ఉండవలెనంటే మన పాపములను దేవుని సన్నిధిలో ఒప్పుకొనవలెను.

(ఎ) లూకా 15:18లో నేను లేచి నా తండ్రియొదద్దకు వెళ్ళి - ఈ వాక్యమును బట్టి తప్పపోయిన చిన్నకుమారునిలో పశ్చాత్తాపము, రక్షణార్థమైన దు:ఖము కలుగుచున్నది. అతడు తండ్రితో తిరిగా సమాధానపడటానికి నేను పాపము చేశానని చెప్పుచున్నాడు.

(బి) కీర్తనలు 50:4లో నీకు కేవలం నీకే విరోధముగా పాపముచేసి యున్నాను, ఈ వాక్యమును బట్టి అతను చేసిన పాపమును కప్పిపెట్టుకొనలేదు కాగా నేను పాపము చేసినాను అని దేవుని యొదట ఒప్పుకొని కన్నీటితో దేవునితో సమాధానపడుచున్నాడు. మనము ఆవిధముగా మన పాపములను ఆయన యొదుట ఒప్పుకొందాము.

(సి) లూకా 18:13లో అయితే సుంకరి దూరముగా నిలుచుండి.... ఈ వాక్యమును బట్టి సుంకరి పాపినైన నన్ను కరుణించుమని కన్నీటితో ప్రార్థించినాడు. అందువలన అతడు నీతిమంతుడుగా తీర్చబడి ఇంటికి వెళ్ళాడు. నేను పాపము చేసితిని అనకుండా మనం నీతిమంతులము కాలేము.

**3) వారు దేవుని ప్రేమను తెలుసుకొన్నారు :**

దేవుని ప్రేమ వారిని విడిపించినది. దేవుని ప్రేమ దేవుని దూరమైనందుకు పశ్చాత్తాపడునట్లు చేసింది. యోహాను 3:16లో దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను అని ఉన్నది. ఆదేవుని యొక్క అధికమైన ప్రేమను ఎంతమంది అధికముగా తెలుసుకొనుచున్నారు. వాక్యములో ఎంతోమంది దేవుని ప్రేమను గుర్తించి పశ్చాత్తాపపడి దేవునికి దగ్గరకు వచ్చినారు. వారిని గమనించండి!

(ఎ) లూకా 5:8లో సీమోను పేతురు అది చూచి యేసు మోకాళ్ళయొదట సాగిలపడి - ప్రభువా నన్ను విడిచి పొమ్ము నేను పాపాత్ముడనని చెప్పెను. ఈ వాక్యములో పేతురు యేసుప్రేమను గుర్తించినాడు యేసు చేసిన ఉపకారములను గుర్తించినాడు. నేడు మన జీవితములో దేవుడు తన ప్రేమను బట్టి అనేకమైన ఉపకారములను చేయుచున్నాడు. అయితే మనము వాటిని గుర్తించుచున్నామా?

(బి) లూకా 7:44లలో ఆ స్త్రీ వైపు తిరిగి సీమోనుతో ఇట్లనెను - ఈ స్త్రీని చూచుచున్నావే.... పాపాత్మురాలైన స్త్రీని ఎవరూ ప్రేమించలేరు కాని ఆమె యేసు ప్రేమను రుచి చూచినది. పాపములో ఉన్నవారిని కూడా దేవుడు క్షమిస్తాడు అని గుర్తించినది. ఆ ప్రేమ ఆమెను పశ్చాత్తాపడునట్లు చేసింది. అందువలన అతడు నిరపరాధ రక్తమును అప్పగించి పాపము చేసితిని అని ప్రధాన యాజకులతో చెప్పుచున్నాడు. కానీ యేసుతో చెప్పలేదు. అందువల్ల అతడు నశింపచేయపడినాడు. దేవునికి దూరముగా అయినాడు.

1) యోహాను 4:18లో ప్రేమలో భయముండదు అంతేకాదు పరిపూర్ణ ప్రేమ భయమును వెళ్ళగొట్టును భయము దండనతో కూడినది భయపడిన వాడు ప్రేమయందు సంపూర్ణచేయబడిన వాడు కాడు. ఈ వాక్యమును బట్టి దేవుని ప్రేమను ఎంతగా గుర్తిస్తామో మన జీవితములో సమస్యలను, భయములను అంతగా జయిస్తాము.

*(ప్రసంగ సహకారి సౌజన్యంతో...)*

RNI APTEL/2006/17980

★ న్యాయమైన త్రాసులో ఆయన నన్ను తూచునుగాక



# శుభాకాంక్షలు

మూడవ సంవత్సరంలోకి ప్రవేశించిన
'క్రైస్తవనాడు' ఆధ్యాత్మిక పక్షపత్రికకు శుభాకాంక్షలు.
బైబిలులోని నిగూఢ అంశాలను అన్ని వర్గాల వారికి
సులభంగా అర్థమయ్యేరీతిలో వివరిస్తున్న సంపాదకులకు
ప్రభువైన క్రీస్తుయేసు పరిశుద్ధ నామమున
అభినందనములు తెలియజేస్తూ ఆశీర్వదిస్తున్నాం



అపోస్తలుడు
**యనమల ఐజక్**
అపొస్తలిక్ ఫెయిత్ మినిస్ట్రీస్
విశాఖపట్నం

---

# ఆహ్వానం

# V.V.B.S.

**(VISAKHA VALLEY BIBLE SCHOOL)**

నందు రెండు సంవత్సరముల తర్ఫీదునకు....
(Eng / Telugu) అడ్మిషన్లు కోరబడుచున్నవి. ఇంటర్ ఆపై చదువు చదివిన (మగవారు) బైబిలు నేర్చుకొనుటకు మరియు సేవ చేయుటకు ఇష్టపడువారికి ఇదొక సువర్ణావకాశం. ప్రస్తుతం వారానికి 2దినముల క్లాసులు జరుగుచున్నవి. రెగ్యులర్ క్లాసులు జనవరి 2009 నుండి ప్రారంభం. అనుభవజ్ఞులు, ప్రతిభావంతులు, మరియు సువార్త పక్షముగా సమర్పించుకొన్న ఉపాధ్యాయులు బోధించెదరు.

సంప్రదించండి

**విశాఖవేలీ బైబిల్ స్కూల్,**
ఎమ్.ఐ.జి.62, సమతానగర్, పెదగంట్యాడ, గాజువాక, విశాఖ-44
ఫోన్ : 9849546828, 9908165370

---

**దేవుడు ఒక్కడే! బైబిల్ ఒక్కటే!! సంఘము ఒక్కటే!!! అదే...**

**క్రీస్తు సంఘము** (రోమా 16:16)

- ★ బైబిల్ నందున్న ఒకే ఒక్క సంఘం (ఎఫెసీ 4:4-6, రోమా 16:16, 1కొరింథి 12:12)
- ★ ప్రవక్తలు ప్రవచించిన సంఘం (యెషయా 2:2-4, మీకా 4:1-2, రోమా 1:16)
- ★ పరలోకమందు వ్రాయబడిన సంఘం (హెబ్రీ 12:23)
- ★ యేసు కట్టుదునని చెప్పిన సంఘం (మత్తయి 16:18)
- ★ యేసు తన రక్తమిచ్చి కొన్న సంఘం (అపొ.కా. 20:28, ప్రకటన 5:9-10)
- ★ యేసు ఉండే సంఘం (మత్తయి 18:20)
- ★ రక్షణ పొందినవారు ఉండే సంఘం (అపొ.కా. 2:47, ఎఫెసీ 5:23-30, 2 తిమోతి 1:10)

వివరములకు: [illegible] D.Th., [illegible]
క్రీస్తు సంఘము, [illegible], గుంటూరు -522 007, సెల్: 944 1045 118

---

**పుచ్చుకొనుట కంటె ఇచ్చుట ధన్యత - యేసుక్రీస్తు**

---

క్రైస్తవనాడును ఆదరిస్తూ, సహకరిస్తూ, ప్రోత్సహిస్తున్న మీ అందరికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు

**క్రైస్తవనాడు ఉచితంగా పొందే పత్రిక కాదు**

ఇప్పటికీ చందాలు పంపనివారికి చందాలు పంపమని తెలియజేస్తున్నాం. వద్దనుకొనువారు మాకు తెలియజేయండి!

★ ఆయన నిన్ను త్రాసులో తూచగా నీవు తక్కువగా కనబడితివి

*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction,opp. L.V. prasad Eye Institute, Visakhapatnam - 530 040, Andhra Pradesh, Ph : 9346960601,9849134647. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*